# తానా పత్రిక

# Telugu Association of North America

❖ Volume - 23 ❖ Issue - 1 ❖ August 2014



## "Creating Equity For The Future"
### Since 1982

We invest in Real Estate.
We take pride in multiplying your assets.
We stand strong on our commitment.
Let us work for you!

*My Heartiest Congratulations and Best Wishes to*

# TANA

*in its efforts to serve the social, cultural and educational needs of the Telugu community in North America and across the world!*



*Chowdary 'Charlie' Yalamanchili*
*President*

CNC INVESTMENTS LTD LLP

4420 FM 1960 West, Suite 224
Houston, TX 77068
(281) 444-1585 Phone
(281) 444-1538 Fax
www.cncinvestments.com
charliey@cncinvestments.com



# సంపాదకీయం

పాలకులు ప్రజాహితంగా పాలన చెయ్యాలనే సత్యాన్ని ఈ నెల అంతర్యామి శీర్షిక చెబుతున్నది. ఇటీవల మానవాభివృద్ధి సూచిక *(Human Development Index - HDI)* సరికొత్త అంచనాలను విడుదల చేశారు. భారత్ *135*వ స్థానంలో ఉన్నదిట. గొప్ప సామాజిక రాజకీయ సంక్షోభాలకు లోనయిన ఈజిప్టు, ఇరాక్ దేశాల ప్రజలు కూడా భారతీయుల కంటే అభివృద్ధిలో ముందున్నారని చెబుతున్నది ఈ డేటా. జీడీపి వంటి సూచికలు భారత్ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదని మనలను నమ్మిస్తూ ఉన్నా, ఆ అభివృద్ధి అందరికీ అందటం లేదనీ, దేశ ప్రజలలో సగానికి సగం దుర్భర దారిద్ర్యంలో మగ్గుతున్నారనీ గ్రహించాలి. ఈ దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు వ్యక్తిగత స్థాయిలో మనమూ ఒక చెయ్యి వేద్దాం. తానా చేపట్టి నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలో పాలు పంచుకుందాం.

తెలుగు యువతరం తమకంటూ ఒక అస్తిత్వం ఉండవలసిన అవసరాన్ని గుర్తించి మిత్రా MYTRA అనే పేరుతో ఒక సరికొత్త వేదికను నిర్మించుకుంటున్నది. వారిని ప్రోత్సహించేందుకు ఆ సంస్థ వివరాలు, మొదటి సమావేశపు వివరాలు ఈ సంచికలో ప్రచురిస్తున్నాము. వారికి మా శుభాకాంక్షలు. అమెరికన్ తెలుగు యువత అస్తిత్వం అనే నాణేనికి ఉన్న రెండు ముఖాలను గురించి ఇద్దరు యువతీమణులు ప్రతిభావంతంగా చేసిన విశ్లేషణలు ఈసారి యువత విభాగంలో ప్రత్యేకం.

పద్యకావ్య పరామర్శలో డా. అక్కిరాజు సుందరరామకృష్ణగారు చేమకూర వెంకటకవి రచించిన విజయ విలాస ప్రబంధాన్ని రసవత్తరంగా పరిచయం చెయ్యబోతున్నారు. క్లాసిక్ కథలు, గొప్ప కథలు అని తలచుకోగానే అందరూ ఎప్పటివో యాభై, అరవయ్యేళ్ళ కిందటి కథల్లో వెతుక్కుంటారు. కానీ గత ఇరవయ్యేళ్ళ లోనూ క్లాసిక్ కాదగిన గొప్ప కథలు కొన్ని తెలుగులో వచ్చాయి. మళ్ళీ ఒక మంచి కథ అనే శీర్షికన ప్రతి నెలా ఇటువంటి ఒక మంచి కథని అందిస్తున్నాము. బి. అజయప్రసాద్ రచన 'లోయ' ఈ శీర్షికలో తొలిగా అందిస్తున్న కథ. చెయ్యి తిరిగిన అమెరికా తెలుగు రచయిత శివకుమార శర్మగారి కథ ఈ సంచిక ప్రత్యేకం.

చిరకాల మిత్రులు, తోటి సాహిత్యపిపాసి శ్రీనివాసులు బసాబత్తినగారిని తానా సంపాదకవర్గంలోకి ఆహ్వానిస్తున్నాము. ఆయన అనుభవము, ఉత్తమ సాహిత్యాభిరుచి తానాపత్రికకు వన్నె తెస్తాయని మా నమ్మకం.

మీ
**నారాయణస్వామి**
సంపాదకుడు

తానా పత్రిక
Volume-23 Issue-1
June-July 2014

*

దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్

*

ప్రధాన సంపాదకులు/*Chief Editor*
డా. చౌదరి జంపాల
**Dr. Chowdary Jampala**
నిర్వాహక సంపాదకులు/*Executive Editor*
నారాయణస్వామి శంకగిరి
**Narayanaswamy Sankagiri**
సహాయ సంపాదకులు/*Associate Editor*
శ్రీనివాసులు బసాబత్తిన
**Sreenivasulu Basabathina** (USA)
నవీన్ వాసిరెడ్డి
**Naveen Vasireddy** (India)

***Editor's contact information:***
**Narayanaswamy Sankagiri**
1872 Squirrel Valley Drive
Bloomfield Hills MI 48304
Phone: (248) 495 7629
Email: editor@tana.org

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.

# తానా పత్రిక

***Cover***
***Lord Ganesh by Bala Bhakta Raju***

సంపాదకీయం ... 3
తానా అధ్యక్షులు మోహన్ నన్నపనేని లేఖ ... 6
Bhadrachala Sri Sitarama Kalyanam
Across America ... 8
TANA-DTA Volleyball Tourney ... 11
Padutha Teeyaga ... 12
అంతర్యామి- పాలకుల కర్తవ్యం
- *ఎర్రాప్రెగడ రామకృష్ణ* ... 15
MYTRA
A New Platform for Young Telugu Americans ... 16
కథ- ఆ నవ్వు కోసం
- *తాడికొండ శివకుమార శర్మ* ... 18
I am Plural
- *Hema Karunakaram* ... 26
We are the ABCCCD!
- *Sneha Kalluri* ... 28
చేమకూర వేంకటకవి విజయవిలాసం
- *డా॥ అక్కిరాజు సుందరరామకృష్ణ* ... 32
DSP Concert ... 37
IDRF Development Activities in
Andhra Pradesh and Telangana ... 38
ముఖచిత్రం చిత్రకారుడు - బాల భక్తరాజు ... 41
మహామనీషి - ద్వారం వెంకటస్వామి నాయుడు ... 42
కథ- లోయ
- *బి. అజయ్‌ప్రసాద్* ... 44
Telugu Matrimonials ... 56

# THE BEST OF BHIMAS' FLAVORS NOW IN EVERY HOME.




**Bring home the traditional flavour of Bhimas**

Bhimas' has never failed to tickle the palate of its patrons with its distinct sambar, rasam, idli chilli and dhal powders. Legend has it that a trip to the temple town of Tirupati isn't complete until a meal at Bhimas Hotel is done with. Let these legendary flavours be a part of your home menu. Bhimas and none other.

THIRUPATHI BHIMAS

**Thirupathi Bhimas Spice & Foods Pvt Ltd, India.**

For Trade Inquiries Please Contact: **Sourish International Foods LLC.**

Contact Person: GEETHANJALI DEVI

Ph: # 201 820 4198 | e-mail: githa_d@yahoo.com

*President*
**Mohan Nannapaneni**
(508) 612-6676; president@tana.org

*Executive Vice President*
**Dr. V. Chowdary Jampala**
(937) 475-7809; evp@tana.org

*Secretary*
**Satish Vemana**
(703) 731-8367; secretary@tana.org

*Treasurer*
**Madhu Tata**
(678) 755-6227; treasurer@tana.org

*Joint Secretary*
**Subbarao Kolla**
(703)728-1573

*Joint Treasurer*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709

*Chairperson, Board of Directors*
**Dr. Naren Kodali**
(703) 371-5029

*Chairperson, Foundation*
**Jay Talluri**
(631) 523-1999

*Immediate Past President*
**Prasad Thotakura**
(817) 300-4747

*Regional Representatives*
**Anil Lingamaneni** - Canada
(647) 709-9999

**Vijay Gudiseva** - Capital
(703) 400-5047

**Prasad Kolli** - Great Plains
402-201-2276

**Ravi Potluri** - Mid-Atlantic
(267) 252-2496

**Rajani Akurati** - Midwest
(630) 674-4633

**Rao Yalamanchili** - New England
(203) 815-7627

**Jogeswararao Peddiboyina** - North
(248) 946-1520

**Mahidhar Reddy** - Northwest
(425) 802-0219

**Sekhar Kolla** - Rocky Mountains
(480) 252-0210

**Goutham Kumar Gurram** - Southeast
(404) 916-9899

**Dr. Rajesh Adusumilli** - Southwest
(732) 406-6980

**Bhakta Balla** - West
(408) 431-7849

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## Telugu Association of North America

**(A 501(c)(3) Certified Nonprofit Organization, Established in 1977**

***Our Mission***

**"To identify and address social, cultural and educational NEEDS of North America Telugu Community in particular and Telugu people in general"**

**Web: www.tana.org email: info@tana.org**

# అధ్యక్షుని లేఖ

తానా సభ్యులకూ, శ్రేయోభిలాషులకూ నమస్కారం.

తెలుగువారిలో ఐకమత్యం తక్కువనే అపోహ జనాంతికంగా ఉన్నది. అమెరికాలో ప్రవాసం ఉన్న తెలుగువారమైన మన గురించి ఈ అపోహ కొంత బలంగా ఉన్నదని కూడా చెప్పవచ్చు. కానీ అది అపోహ మాత్రమే తప్ప నిజం కాదని నాకు తెలుసు. ఇదే మాటని గత సంవత్సరం డాలస్ తానా మహాసభలలో వేదిక మీద చెప్పాను. సముచితమైన సందర్భాలలో అమెరికా తెలుగువారు కలిసికట్టుగా, ఒకరికొకరు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారనేది ప్రత్యక్షమైన అనుభవం. ఇదే స్నేహ దృక్పథంతో, జూలై నెల మొదట్లో, ఫిలడెల్ఫియాలో జరిగిన ఆటా సభలకూ, అట్లాంటాలో జరిగిన నాటా ఉత్సవాలకూ హాజరయ్యాను. తానా నాయకత్వ బృంద సభ్యులు మరికొందరు, ఆ రెండు నగరాల్లో నివాసమున్నవారే కాక, దూర ప్రాంతాల నుండి కూడా వచ్చి, నాతో పాటుగా ఈ రెండు సభలలో పాల్గొన్నారు. మమ్మల్నందరినీ సాదరంగా ఆహ్వానించి ఆత్మీయమైన ఆతిధ్యాన్నిచ్చిన ఆటా, నాటా సభల నిర్వాహకులకు, నాయక బృందాలకు

పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చిరకాల మిత్రులైన వారింట పెళ్ళి వేడుక జరిగితే ఆ వేడుకలలో పాల్గొని వచ్చిన అనుభూతి కలిగింది. తెలుగువారి ఐకమత్యానికి, స్నేహశీలతకూ ఇదొక మచ్చుతునక.

ఈ మధ్యన బృహత్తర వాషింగ్టన్ తెలుగు సాంస్కృతిక సంఘం (GWTCS) వారు నలభయ్యవ వార్షికోత్సవం జరుపుకున్నారు, చాలా వైభవంగా. తానాకి మొదటినించీ ఈ సంస్థతో ఉన్న అనుబంధాన్ని పురస్కరించుకుని తానా కార్యవర్గం నుండి నాతో సహా చాలామందిమి ఈ వేడుకలలో పాలుపంచుకున్నాము. ఈ శుభసందర్భంగా సంఘాధ్యక్షులు రవి గౌరినేనిగారికీ, వారి బృందానికీ, ఇతర నాయకులకూ హృదయపూర్వక శుభాకాంక్షలు.

సాధారణంగా ప్రతి యేడూ తానా జరుపుతున్న కార్యక్రమాలతో బాటుగా మరికొన్ని కొత్త కార్యక్రమాలను నిర్వహించేటందుకు తానా కార్యవర్గం పని చేస్తున్నది. కొన్ని కొత్త కార్యక్రమాల వివరాలను ఈ సంచికలో ప్రకటిస్తున్నాము. వీటిలో కొన్నిటికి తానా స్వయంగా నిర్వహణభారం వహించగా, మరికొన్నిటిని ఆయా స్థానిక తెలుగుసంస్థలతో కలిసి నిర్వహిస్తున్నది. ముఖ్యంగా భద్రాచల సీతారామకళ్యాణం తానా ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం, అమెరికాలోని పలు నగరాలలో జరగబోతున్నది. తానా సభ్యులు ఈ చక్కని అవకాశాన్ని ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నాము.

త్వరలోనే బడిపిల్లలకు బ్యాక్‌ప్యాక్‌లు పంచే కార్యక్రమం మళ్ళీ మొదలుకానున్నది. అలాగే మన మాతృదేశంలో చేపడుతున్న వివిధ సేవాకార్యక్రమాలు కూడా ఊపందుకున్నాయి. అనేక కొత్త ప్రాజెక్టుల ప్రతిపాదనలు వస్తున్నాయి. ఇక్కడ అమెరికాలో మనవారికి కోరిన మరుక్షణమే సహాయ హస్తం అందించే టీమ్ స్క్వేర్ ఉండనే ఉన్నది. ఈ కార్యకలాపాలన్నిటికీ మన సభ్యుల సహాయ సహకారాలే మాకు అండదండలు. తానాను మీ సంస్థగా భావించండి, తానా చేపడుతున్న మంచి పనులలో చేయి కలపడానికి ముందుకు రండి అని కార్యవర్గం తరపున సవినయంగా ఆహ్వానిస్తూ...

మీ

మోహన్..

# Bhadrachala Sri Sitarama Kalyanam
## Across America



*Telugu people have been celebrating Sri Sitarama Kalyanam at the temple in Bhadrachalam on the occasion of Srirama Navami festival, going back several hundred years, as if the wedding is happening in their own family. Traditionally, the various rulers, and then the elected officials, also participated, contributing the mutyala talambralu.*

*During an epoch when marrying multiple wives was a common practice among kings, Srirama took the vow of eka-patni-vratam - and remained devoted to Sita for life. The wedded life of Sita and Srirama is etched as an evergreen example of conjugal harmony, especially for Telugu people.*

***TANA has been at the forefront of service to the Telugu people of North America, bringing new opportunities for business, cultural and religious enrichment of the community. Continuing the same spirit, TANA is arranging this tour of Sri Sitarama consecrated murtis and the team of priests from the Bhadrachalam Temple.***

***Sri Sitarama Kalyanam will be celebrated according to authentic temple traditions, at thirteen centers across the USA, covering the length and breadth of the country, with the help and support from the local Telugu Associations and the Temples.***



*TANA presents*

# Bhadrachala Kalyanams in USA

| Day/Date | City | Temple | Contact Person |
|---|---|---|---|
| Saturday, 9 August 2014 | Novi, MI (Detroit) | Sri Venkateswara Temple www.svtemplemi.org | PrasadRavipati : (734) 674-9626 |
| Sunday 10 August 2014 | Columbus, OH | TACO & Bharateeya Hindu Temple www.tacosite.com | Sridhar Kesani : (614) 558-3138 |
| Saturday 16 August 2014 | Chicago, IL | Telugu Community of Chicago & Rama Temple: www.htgc.org | HemaKanuru : (630)532-3339 |
| Sunday 17 August 2014 | Richfield, OH (Cleveland) | S.V Temple www.balajiusa.org | AshokKolla: (270) 293-0003 |
| Saturday 23 August 2014 | Jacksonville, FL | Hindu Society ofNorth East Florida www.hsnef.org | Venkanna Karanam: 904-854-1551<br>Suresh Mittapalli: (904) 294-5363 |
| Sunday 24, August 2014 | Orlando, FL | Hindu Society of Central Florida: www.hindutempleorlando.org | Srinivas Jarugula: (407) 267-7595 |
| Saturday 30 August 2014 | Middletown, CT | Sri Satyanarayana Temple www.cvhts.org | Kumar Kummumuru : (860) 518-2177 |
| Sunday 31 August 2014 | Albany, NY | HinduTempleSociety,Albany www.albanyhindutemple.org | Srinivas Nadella : (518) 495-6016<br>Kalyan Kompally : (518) 618-6795 |
| Monday 1 Sept. 2014 | Boston / Lowell MA | Swamynarayan Temple 1705 Middlesex St, Lowell MA | Dr. Ammani Dasari : (781) 264-2223<br>Mohan Nannapaneni : (508) 612-6676 |
| Saturday 6 Sept. 2014 | Charlotte, NC | Telugu Association of Greater Charlotte Area www.tagca.org | Purushottam Gade : (704)-649-4440 |
| Saturday 13 Sept. 2014 | Riverside, CA ( Las Angeles) | LaxminarayanTemple, Riverside, CA www.lakshminarayan.org | Laxman Koka : (562) 805-5652 |
| Sunday 14 Sept. 2014 | Sunnyvale, CA (San Jose) | SunnyvaleHinduTemple,SanJose www.sunnyvale-hindutemple.org | Raj Bhanot : (408) 6871955 |

## Priests coming from Bhadrachalam

| *Name* | *Designation* |
|---|---|
| Sri Podicheti .Sitaramanuja Charyulu | Head Priest |
| Sri Gudimella Murali Krishnama charyulu | Sr priest & Vedic Pandit |
| Sri Koti Srimannarayana acharyulu | Rtd Head Priest |
| Sri Koti Rama Swaroopa Raghava charyulu | Priest |
| Sri Perumbuduri Madana Mohana Charyulu | Priest |

President: ***Mohan Nannapaneni :*** **508-612-6676** *Convener:* ***Chennuri V Subba Row,*** *Ph. 317 544 9122*

# Sri Venkateswara Temple & Cultural Center

26233 Taft Road, Novi, MI 48374


Phone: (248) 449-9049 www.svtemplemi.org

## Bhadrachala Sri Sita Rama Kalyanam

*presented by Telugu Association of North America & Telugu Times*







**at Sri Venkateswara Temple, Novi**

**on Saturday, August 9, 2014**

***from 9:00 am to 12:00 noon***

**conducted by Priests from Bhadrachalam,**

**presided by the Pradhana Poojari & Idols from Bhadrachalam**

### Sponsorship Opportunities

**Pradhana Yajamani - $5,001 per couple**
*(limited to 4 for seating on main stage)*

**Yajamani - $251 per couple**
*(limited space available on first come basis)*

*For more details, contact Front Desk at (248) 449-9049 or at info@svtemplemi.org*

| | | | |
|---|---|---|---|
| Vamsi Inapuri | Chalam Madipalli | Prasad Ravipati | Srinivas Koneru |
| (248) 212-9523 | (248) 915-8678 | (734) 674-9626 | (248) 921-2417 |

**Detroit Telugu Association**

and

**Telugu Association of North America**

# National Adults Volleyball(co-ed), Youth Volleyball(co-ed) & Throwball (women) Tournament

1st Prize $501

2nd Prize $201



Proceeds will go to Charities through TANA FOUNDATION

## 24th August 2014

**Northville Hillside Middle School**

775 N Center St,Northville, MI 48167

### Our Sponsors

Mohan Nannapaneni
Gangadhar Nadella
Sreenivasa Gogineni
Jogeswararao Peddiboyina
Dilip Kuchipudi
Niranjan Srungavarapu

### Contacts

| | | | |
|---|---|---|---|
| Mohan Nannapaneni | (508) 612-6676 | Venu Suraparaju | (248) 943-6888 |
| Sreenivasa Gogineni | (248) 802-8613 | Ramesh Peddeti | (248) 613-5751 |
| Niranjan Srungavarapu | (248) 342-6872 | Raghu Ravipati | (248) 787-5624 |
| Jogeswararao Peddiboyina | (248) 946-1520 | Yugandhar Bhumireddy | (248) 739-0711 |
| Vamsi Inapuri | (248) 212-9523 | Sudheer Bachu | (248) 470-0332 |
| Padma Sanam | (248) 470-1582 | Divakar Doddapaneni | (248) 635-3727 |
| Jagadish Prabhala | (614) 783-6614 | Manorama Gondi | (248) 910-6445 |
| Sivaram Yarlagadda | (248) 862-4400 | Karunakar Kandukuri | (571) 294-0154 |
| Chandra Annavarapu | (248) 982-0084 | Nithin Adapa | (248) 974-4286 |
| Rajani Akurati | (630) 674-4633 | Sriya Sureddi | (248) 719-1425 |

*For more details and online registration, visit www.detroittelugu.org*




*Many Telugu youngsters from across the USA had a thrilling experience this summer which they would not easily forget. They got to participate in a special edition of E-TV's popular singing competition show, Paadutha Theeyaga, hosted by the legendary playback singer, S.P. Balasubramanyam.*







*This exciting journey started with the submission of an audition tape, based on which the program executives picked the pool of contestants. They were given the arduous task of memorizing the lyrics for 23 Telugu film songs, while paying attention to proper pronunciation and expression of mood. Moreover, they had to hop across 8 cities over the six weeks of the contest, which hardly allowed them to get comfortable in any one place.*

*However, they throughly enjoyed the experience, primarily because they got to spend an extended period under the gentle care and tutelege of SPB.*

*True to his fame and reputation, the legendary singer with his affable smile and caring nature allayed the fears of the young children and added an entirely new dimension of enrichment to the competition. He quickly connected with the kids affectionately and gave meaningful insights on the song and lyrics and ensured that each participant received fair and honest feedback that helped each child to improve further.*

*We are happy to introduce three talented youngsters , all students of well known music teacher and singer, Smt. Mani Sastry of Houston, TX.*



**Sneha Reddy Mokkala** is a 5th grader from Houston, TX and has been learning Carnatic music for last 5 years from Guru Rajeshwari Bhat. She learned light music from Guru Mani Sastry and was very excited to be participating in Paduta Teeyaga competition. Sneha's parents would like to thank Mani Sastry for her encouragement and wonderful teaching for last 3 months. Sneha has passion for Indian cultural activities - she is also learning Bharatanatyam. She has participated in several cultural programs and competitions conducted by various Indian organizations. She is an avid reader and a passionate writer, and earned several prizes for writing at school/ district and state level. She is also very active in several clubs in school and likes to volunteer. Music is one of her greatest passion and is very happy to be part of PT. Sneha would like to continue learning both Carnatic music and light music.




**Meghana Pothukuchi** is a 11 year old from Johns Creek, Georgia. She is a sixth grader from Taylor Road Middle School. She has been learning Carnatic music for the past 6 years and has participated in many programs and competitions in Atlanta. Apart from singing, she has also been learning Bollywood dancing and Piano. Meghana was super excited when she got the call from Paduta Teeyaga team, but reality soon set in, with the tremendous task of learning and memorizing 23 Telugu songs. She worked to get the "bhavam" right in each of her songs, with able guidance from her teacher, Mrs. Mani Sastry. Meghana made her family and teachers proud and understood that true achievement results from determination, dedication and hard work.



**Nikhita Pathapati,** a 7th grader at Keystone School in San Antonio, TX, was thrilled to participate in 2014 Paadutha Theeyaga, encouraged by her teacher, Mrs. Mani Sastry. She enjoys reading and writing and has received several awards for her work. While learning songs for Paadutha Theeyaga, she also prepared for the Scripps National Spelling Bee, where she placed 47th. She competed in Science Fair, in which she was selected for the state level fair. In addition to singing, she enjoys playing volleyball. She also plays the piano and has gone to citywide and statewide competitions where she has been an "All State Winner."






-ఎర్రాప్రగడ రామకృష్ణ

# పాలకుల కర్తవ్యం

ప్రజాపాలన అనేది ఒక పవిత్ర ధర్మం. తనకు పాలనాధికారం దక్కినందుకు గర్వపడటం కాకుండా, దాన్నొక బాధ్యతగా స్వీకరించి, త్రికరణశుద్ధిగా ప్రజా సంక్షేమానికి పాటు పడటం పాలకుల కర్తవ్యం. తాము చేస్తున్న పనులకు ప్రజల ఆమోదం లభిస్తున్నదో లేదో పాలకులు గమనిస్తూ ఉండాలి. గూఢచార వ్యవస్థ ఉన్నది అందుకోసమే. చారులే రాజుకి కళ్ళు గనుక రాజును చారచక్షువు అంటారు. వారిచ్చే సమాచారంతో పాలకలు తమ ప్రవర్తనను సరిదిద్దుకుంటూ ప్రజారంజకంగా పాలన సాగించాలి.

ఎవరేం అనుకుంటే నాకేం అనే ధోరణి పాలకుడికి చేటు తెస్తుంది. ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలి. పాలకులెప్పుడూ ప్రజలకు వ్యతిరేకంగా పోరాదు. అలా చేస్తే ప్రజల నిరసనకు, శాపాలకు పాలకులు గురికావలసి వస్తుంది. ఈ సత్యాన్ని విస్మరిస్తే పాలకులకు పతనం తప్పదు.



మహాభారతం స్త్రీపర్వంలోని ఒక సన్నివేశం దీని గురించి విపులంగా చర్చించింది. కురుక్షేత్ర మహా సంగ్రామానికి బయల్దేరుతూ సుయోధనుడు తల్లి గాంధారి పాదాలకు నమస్కరించి దీవించమని అడిగాడు. అప్పుడు గాంధారి సాధారణంగా అయితే జయోస్తు అని దీవించాలి, కానీ ఆమె అలా అనలేదు. 'యతో ధర్మస్తతో జయః - ధర్మం ఎక్కడుంటే జయం అక్కడే ఉంటుంది నాయనా,' అన్నది. ఆ మాట ఎందు కన్నదో స్త్రీ పర్వంలో, అంటే దుర్యోధనుడీ దుర్మరణం తరువాత ఆవిడే స్వయంగా చెపుతున్నది. గాంధారి శ్రీకృష్ణునితో చెప్పిన ఈ మాటలు ఏ కాలంలో పాలకులైనా గుర్తు పెట్టుకోతగినవి.

"అలనాడు జూదం సందర్భంలోనూ, ద్రౌపదీ పరాభవం సమయానా ప్రజలంతా నా కుమారుడు చేస్తున్న అకార్యాలకు ఆగ్రహిస్తూ అసహ్యించుకుంటూ భయంతో ఏమని గొణుక్కున్నారో తెలుసా, కృష్ణా? ఈ పాపాలకు పరిహారంగా కౌరవులంతా తప్పక నాశనమవుతారు. దుర్యోధనుడు చేస్తున్నది అధర్మం. అని ప్రజలంతా ఎలుగెత్తి చాటారు. అది ప్రజా వాక్యం. ఆ శాపాలు ప్రజల గుండె చప్పుళ్లకు ప్రతిధ్వనులు. వారిచ్చిన తీర్పు తప్పక అమలై తీరుతుంది. అది నాకు బాగా తెలుసు. అందుకే నా కుమారుడు నమస్కరించినప్పుడు ధర్మం జయిస్తుందని మాత్రమే ఆశీర్వదించగలిగాను. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా పనిచేస్తున్న పాలకుడు ఎక్కువకాలం నెగ్గకురాలేడు. అంతేకాదు, యుద్ధమంటూ ప్రారంభమైనాక ఓడిపోయి వెనుతిరిగితే అపఖ్యాతి వస్తుంది. దానికన్న మరణమే మేలు. కనుక యుద్ధరంగం నుంచి వెనుతిరుగకు- అని నా కుమారుడికి చెప్పాను," అని గాంధారి తన కొడుకు మృతదేహం దగ్గర నిలబడి శ్రీకృష్ణునితో తన మనసులో భావాన్ని వివరించింది.

ఈ సన్నివేశంలో మనం గమనించవలసిన ముఖ్య విషయం ఏమిటంటే- కళ్ళకు గంతలు కట్టుకున్నది గాంధారి. అయినా ప్రజాభిప్రాయాన్ని ఎంత స్పష్టంగా గ్రహించిందో, ఎంత కచ్చితంగా అర్థం చేసుకున్నదో!

మహాభారతం బోధిస్తున్న ఈ సత్యాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే పాలకులు బాగుపడతారు, వారి పాలనలో ప్రజలు సుఖంగా ఉంటారు. ప్రజల మాట వినని పాలకులు ఏ కాలంలోనూ అట్టేకాలం అధికారంలో ఉండలేరు.

# MYTRA

## A New Platform for Young Telugu Americans

**TANA** has always been sensitive to the unique challenges faced by the second generation Telugu Americans. Consequently, a youth conference is held concurrently with the biennial TANA Conference, alongwith other dedicated events to give them a space to get together, network and share their experiences.

Now, we are happy to note that there is a new effort being made by a group of young Telugu Americans to create a platform for regular interaction in a casual and social atmosphere. Welcome to MYTRA.

MYTRA - Meet Young Telugu Residents of America, is a place to meet and network with Indian-American professionals ages 23-45. The founding organizers state that their mission is to strengthen the Telugu-American community, one friendship at a time. Rama Mutyala, Praveen Pinnamaneni, Monica Mutyala and Sri Korrapati are some of the founding members.

MYTRA team announced their first conference to be held during September 26 - 28, 2014 at Austin, TX. Registrations are open at their website http://www.mytraus.com

The organizing team reports that over a hundred participants have registered already. The expect to cross the 300 mark for this inaugural conference.

The organizing team may be contacted for further information at the email: MYTRAUS@gmail.com

Theconference announcement is covered by TV9, and the video can be viewed at https://www.youtube.com/watch?v=cC0517Xbgd0

From TANA and TANA Patrika, we wish MYTRA team every success with their first conference and furture ventures.

# MYTRA

## Meet Young Telugu Residents of America

## YOUNG PROFESSIONALS MEETING

www.mytraus.com

Join us for MYTRA's Inaugural Indo-American **TELUGU YOUNG PROFESSIONALS** meeting ages 23 to 45. Many young Telugu Professionals have already registered. Come & Register soon before time runs out. Join us for a fun filled weekend!

**WHEN**
September 26-28th, 2014

**WHERE**
Hilton Austin Hotel
Austin, Texas

**WEB & REGISTRATION**
www.mytraus.com
$125 for one

**CONTACT**
mytraus@gmail.com
Find MYTRA on Facebook!

**FRIDAY**
5pm registration
9pm kick-off mixer

**SATURDAY**
11am lunch
1 pm scavenger hunt around austin
6 pm sunset dinner
10pm private party

**SUNDAY**
9am goodbye breakfast

If parents have any questions, please feel free to contact Mrs. Padmasri Mutyala: pammutyala@gmail.com 281-325-0654.



MYTRA Austin Committee Members







# ఆ నవ్వు కోసం

తాడికొండ కె. శివకుమార శర్మ

తన మంచం చుట్టూ నిలబడి వున్న భార్య మీనాక్షినీ, పిల్లలనీ, తల్లిదండ్రులనీ, అక్కాబావలనీ కలియ జూశాడు వివేక్. యాక్సిడెంట్ తాలూకు దెబ్బలని అతని శరీరం ఇంకా ప్రతిఘటిస్తూనే వుంది. కుడిచేతికి కట్టూ, తలకి దెబ్బా, వాచిన పెదవీ, ఆ ప్రతిఘటన తాలూకు నెప్పులూ కలిసి కనీసం రెండు వారాలు తనని మంచానికి కట్టిపడేసి వుంచుతాయని అతనికి అర్థమయింది.



మీనాక్షి నోటి నించీ ఇంక ఆ ప్రశ్న వినక తప్పదన్న అతని నమ్మకం వమ్ముకాలేదు. ఇన్నేళ్ల అన్వేషణా ఫలించనందుకా లేక ఆమెకు నచ్చే జవాబు నివ్వక తప్పదని అర్థమైనందుకా తనని అంత నీరసం ఆవహిస్తోంది అని వివేక్ ఆలోచిస్తున్నాడు.

★ ★ ★

ఒక మనిషికి సన్నిహితులు ఎగతాళికి పెట్టే ముద్దుపేరు ఆ వ్యక్తి ప్రత్యేకతని బట్టీ, అతని వయసుని బట్టీ ఉంటుంది. ఆ ప్రత్యేకత హర్షణీయమో, ఘర్షణీయమో, తలతాడనీయమో, ఇలమోదనీయమో సమాజంలో అందరికీ బాగా ఎరుకే. ప్రత్యేకతల గూర్చి చూస్తే -

చదువు పిచ్చి- హర్షణీయం, పెళ్లికానంతవరకూ.

పేకాట పిచ్చి- ఘర్షణీయం, అన్నివయసుల్లోనూ.

క్రికెట్ పిచ్చి- తలతాడనీయం; ముందు తల్లిదండ్రులకీ, తరువాత పెళ్లానికీ.

సినిమా పిచ్చి - ఇలమోదనీయం; ముఖ్యంగా పెళ్లైన తరువాత, భార్యని కూడా తీసుకెళ్లినప్పుడు.

ఈ ప్రత్యేకతలే కాలేజీలో చేరక ముందే గనుక వుంటే, ఆ వ్యక్తిని పుస్తకాలపురుగనో, పేకాట / క్రికెట్ / సినిమా పిచ్చోడనో అంటారు.

వివేక్‌కి ఇప్పుడున్న ప్రత్యేకత అతను హైస్కూల్లో వున్న రోజుల్లోనే గనుక ఉండినట్లయితే, అతణ్ణి 'గుళ్లపిచ్చో'డనేవారు.ఇప్పుడు మీనాక్షి మాత్రం, 'మా ఆయనకి గుళ్లపిచ్చి,' అంటుంది. పెళ్లికి ముందే గనుక ఈ పిచ్చిఉన్నదని తెలిసి వుండుంటే అతనితో తన పెళ్లి జరిగేది కాదని ఆమెకి తెలుసు. అతని హైస్కూల్ రోజులనీ, కాలేజీరోజులనీ, దాదాపు డిప్ప కటింగ్ హెయిర్ స్టైల్‌తో, మొహం మీద విభూదీ, కుంకుమలతో, చెవిలో పూవుతో, చేతుల్లో కొబ్బరిచిప్పతో అతణ్ణి ఊహించుకుంటే ఆమెకు గగుర్పాటు కలుగుతుంది.

అలాగని వివేక్ ఇప్పుడు ఆ గెటప్‌తో తిరుగుతున్నాడనికాదు; అతను పనిచేసేది మల్టీ నేషనల్ కంపెనీ అవడం ఆ గెటప్‌కి అతణ్ణి దూరంగా వుంచడం కారణమని, అది తన అదృష్టమనీ ఆమె నమ్ముతుంది. పెళ్లై, పిల్లలు పుట్టి, వాళ్లు ఉన్నత పాఠశాలల్లోనూ, జూనియర్ కళాశాలల్లోనూ చదువుతున్నప్పుడు, వ్రతాలూ, పూజలూ జనజీవనస్రవంతిలో కలిసిపోయిన వాళ్లకి మామూలే. యధావిధిగా జరుపుకోవాల్సిన వినాయకచవితి తప్ప ఇంటిల్లిపాదీ చేసుకోవాల్సిన పూజలేమున్నాయట? మిగిలిన పండుగలన్నింటికీ - జనవరి ఒకటితో సహా- గుడికెళ్లి, గంట కొట్టొచ్చేస్తే సరిపోదూ?మహాఅయితే, ఓ కొబ్బరికాయ కొట్టో లేక అష్టోత్తరం చేయించో కొంచెం అధికఫలాన్ని కొట్టెయ్యొచ్చు. అవీగాకపోతే, వైకుంఠ ఏకాదశినాడు సత్యనారాయణవ్రతం, కార్తీకపౌర్ణమినాడు కేదారేశ్వర వ్రతం పూజారినే ఇంటికి పిలిచి చేయించుకోవచ్చు. వీటికి కంపెనీవాళ్లు ప్రత్యేకంగా సెలవునివ్వకపోయినా, వివేక్ సెలవుపెట్టల్లా పూజారిని పిలిపించి పూజలు చేస్తే ఆమె ఏనాడూ అడ్డుచెప్పలేదు. కానీ, అతనికి ఈ గుళ్లపిచ్చేమిటోననే ఆమె బాధ.



కొందరు ఏడాదికోసారి తిరుపతి వెడతారు. ఇంకొందరు వీలైనప్పుడల్లా షిర్డీనో, లేక బాబా పుట్టిన రోజని పుట్టపర్తో వెడతారు. మరి, వివేక్? పెళ్ళయి, పిల్లలు పుట్టిన తరువాతే అని గుర్తుందిగానీ, అతను ఎప్పుడు ఈ గుళ్లని వెదుక్కుంటూ వెళ్లడం మొదలు పెట్టాడో మీనాక్షికి సరిగ్గా గుర్తులేదు. మొదట్లో ఫలానా గుడికెళ్లొచ్చానని చెప్పేవాడు. క్యాంపుల కెళ్లొచ్చినప్పుడల్లా అతను ఆ గుడికీ, ఈ గుడికీ వెళ్లొచ్చానని చెబితే ఆమె పట్టించుకోవడం మానేసిందిగానీ, పిల్లలు ఊరుకుంటారా? తండ్రి కనపడడం ఆలస్యం, "విచ్ టెంపుల్ డిడ్యు గో టూ దిస్ వీకెండ్ డాడ్?' అని అడగడం మొదలుపెట్టారు. క్యూరియాసిటీతో మొదలయిన ఆ ప్రశ్నలు కాస్తా వాళ్లు టీనేజర్లయ్యేసరికి- ముఖ్యంగా పెద్దవాడు ఇంటర్ పూర్తిజేసేసరికి- వ్యంగ్యపు రంగుని పులుముకున్నాయి. పోనీలే, ఆ గుళ్లనించీ ఫొటోలూ, తాయెత్తులూ తేవట్లేదు, ప్రసాదాలు తేవడంతో సరిపుచ్చుకుంటున్నారు అని ఆమె నిట్టూరుస్తుంది.

మీనాక్షికీ, పిల్లలకీ కూడా చిరాకు పుట్టించిన విషయం, వాళ్లు ఏడాదికోసారి కుటుంబసమేతంగా వెకేషన్‌కని ఏ ఊరెళ్లినా అక్కడికి దగ్గరలో ఏ గుళ్లున్నాయో విచారించి, 'ఎంత, మహా అయితే ఓ అర గంట,' అంటూ వివేక్ వాటిని దర్శించడం. మొదట్లో నసుక్కుంటూ అతనితోబాటు వెళ్లినా, తరువాత అతణ్ణి ఆపడానికి విఫలప్రయత్నాలు చేసి, చివరికి, వాళ్లు హోటల్లో నిద్రలేచే సమయానికి అతణ్ణి ఆ దర్శనాలని పూర్తిచేసుకొమ్మన్నారు.

వివేక్‌కి గుళ్లపిచ్చి పట్టడానికి కారణంగా ఎవరినయినా మీనాక్షి చూపించగలిగితే, అది ఆమె అత్తగారు; మామగారు పెద్దగా పూజాపునస్కారాలని పట్టించుకోరని ఆమెకి పెళ్లయిన కొత్తలోనే అర్థమయింది. పైగా, ఆయన, భార్య పాటించే మడిని అపహాస్యం చెయ్యడం చూసింది కూడా- అది కూడా జోకుల రిపిటీషన్‌తో. అత్తగారు కూడా ఆ అపహాస్యాన్ని పట్టించుకున్నట్లేమీ మీనాక్షికి కనిపించలేదు. అత్తగారు పొద్దున్న వంట చేస్తూనే రకరకాల స్తోత్రాలని చదువుతుండేది. అలాగని, తననిగానీ అక్కయ్య శ్రీదేవినిగానీ వాటిని చదవమని ఆమె ఏమీ నిర్బంధించలేదంటాడు వివేక్. అప్పుడప్పుడూ తల్లి చదివే స్తోత్రాల్లో దొర్లే



పదాలకి అర్థమేమిటని అడిగేవాడు. కొన్నింటికి ఆమె చెప్పేది. మరికొన్నింటికి మాత్రం, 'ఏమోనాయనా, నాకు తెలియదు,' అని జవాబిచ్చేది.

''అర్థం తెలియకుండా ఎందుకే వాటిని చదవడం?'' అనేవాడువివేక్.

''నువ్వు తెలుసుకుని చదువు. మా తరం అయిపోయింది,'' అనేదావిడ.

"నీకు వీటి అర్థం తెలియదంటే మీ నాన్న బాధ పడడే? పాపం, సంస్కృత పండితుట్ట! ఆయన్నే అడుగుదామంటే పంపించేశావాయె!''

"అది నా చేతుల్లో వుంటే నేనెందుకు పంపి స్తానూ? హయ్యోరామ!'' అనేదావిడ.

మొదటిసారి ఈ సంభాషణని మీనాక్షి వినడం ఆమె పెళ్లయిన కొత్తల్లో. పెళ్లికి కూడా రాకుండా వివేక్ తాతగారు ఎక్కడికెళ్లారన్నది ఆమెకు మొదట అర్థం కాలా. అక్కడే వున్న అతని అక్కయ్య శ్రీదేవి, "ఎన్నేళ్ల యినా మీరిద్దరూ ఈ డైలాగ్ సీక్వెన్స్‌ని ఎలా గుర్తు పెట్టుకుంటార్రా?'' అన్నా కూడా.

''నువ్వు ఈ డైలాగ్‌ని గుర్తుపెట్టుకోలా?'' అన్నాడు వివేక్.

"మరి మీ తాతగారు పెళ్లికి రాలేదేం?'' అన్నది మీనాక్షి. అందరూ గొల్లున నవ్వారు.

"ఆయనని రావద్దని చెబుతూ హాల్లో ఫోటోకి దండేశాం, చూళ్లేదా?'' అన్నది శ్రీదేవి.


కొన్ని బుద్ధులూ, అలవాట్లూ తాతలవి మనవలకి అబ్బుతాయని మీనాక్షి వినకపోలేదుగానీ, వివేక్ తాతగారి గూర్చి పెద్దగా తెలియకపోవడం వల్ల ఏ లక్షణాలు అబ్బాయో, ఏ గుణాలు వచ్చాయో, లేక రాబోతున్నాయో ఆమెకు తెలియలేదు. కానీ, అతని లోని ఒక గుణం మాత్రం ఆమెకి బాగా చిరాకుని కలిగిస్తుంది. అన్నీ అతనికే తెలుసునను కుంటాడని అతని మీద ఆమెకి కోపం కూడా.

ఒకసారి, "తూర్పున సూర్యుడు ఉదయించి నట్లు,'' అన్నది మీనాక్షి.

'తెలిసీ పలికిన విలువేమో' అన్న సముద్రాల వారి సూక్తిని జీవనసూత్రంగా మలుచుకునే ప్రయత్నం చేస్తున్నాడు గాబట్టి, "అంటే, సంవత్సరంలో రెండుసార్లే నన్నంత అసాధారణంగానా?'' అన్నాడు వివేక్. ప్రశ్నార్థ కంగా పెట్టిన ఆమె మొహాన్ని చూసి, "సంవత్సరంలో ఒక సగం ఉత్తరాయణకాలమనీ, రెండవ సగం దక్షిణా యన కాలమనీ విన్నావు గదా! ఆఏ ఒక్క సగం లోనూ సరిగ్గా ఒక్కరోజు మాత్రమే సూర్యుడు తూర్పున ఉదయించేది. అంటే, రెండు ఆర్నెల్ల కాలంలో, రెండు రోజులన్నమాట! మిగిలిన రోజుల న్నింటిలో తూర్పుకి ఉత్తరానో లేక దక్షిణానో ఉదయిస్తాడు,'' అని విశదీ కరించాడు.

"సూర్యుడు తూర్పున ఉదయిస్తాడనే వాళ్లంతా పిచ్చివాళ్లన్నమాట!'' అన్నది మీనాక్షి కొంచెం కోపంగా.

"కాదు. తేలిగ్గా వుంటుందని అంటారంతే. ఎవరయినాగానీ సూర్యోదయాన్ని కొన్నాళ్లపాటు రోజూ గమనిస్తే నిజాన్ని స్వయంగా తెలుసుకోవచ్చు,'' అన్నాడు వివేక్.






"నేను సూర్యోదయానికి ముందు లేవనని తిన్నగా చెప్పొచ్చుగా!" అన్నదామె మూతి తిప్పుతూ.

ఇలా రెండు మూడు విషయాల గూర్చి 'మీనాక్ష్యా ప్రతిబోధితాం' వివేకోక్తులని విన్న తరువాత, అతను ప్రక్రమించే ముందరే ఆమె రెండు చేతులనూ జోడించి, 'నన్నొదిలెయ్యండి,' అనడం అలవాటు చేసుకుంది.

"ఆ నమస్కారాలు మా పూర్వీకులకి - అంటే మా తాతముత్తాతల కనేకాదు, భూమి సూర్యుని చుట్టూ తిరుగుతోంది అని కనుక్కున్న గెలీలియో క్కూడా," అనేవాడు వివేక్.

"మీకు గుళ్ల వెంట తిరిగే అలవాటుందా?" అనడిగింది మీనాక్షి ఒకసారి శ్రీదేవిని, వివేక్ కుటుంబ సమేతంగా మామగారింట్లో ఉన్నప్పుడు.

"వీధి చివర గుడికి మీ మామగారిని తీసుకెళ్లడమే కష్టం.ఏదో పెళ్లిళ్ల మూలకంగా రెండు మూడుసార్లు ఆ తిరుపతి వెంకన్ననీ, బెజవాడలో చుట్టాలుండడం వల్ల ఆ దుర్గమ్మనీ చూడడానికి వీలైంది," అన్నది అత్తగారు.

"మరి ఈయనకి ఈ గుళ్లపిచ్చెక్కణ్ణించీ వచ్చింది?" అనడిగింది మీనాక్షి.

"ఏం గుళ్లు చూశావురా? మధుర మీనాక్షి?" అనడిగింది శ్రీదేవి కొంటెగా.

"చెక్," అన్నది మీనాక్షి.

"కంచి కామాక్షి?"

"చెక్."

"కాశీ విశాలాక్షి?"

"చెక్."

"శ్రీశైలం భ్రమరాంబ?"

" చెక్."

"బెజవాడ కనకదుర్గ?"

"చెక్."

"ఇతను చూడని గుళ్లని పట్టుకోవాలంటే అవుటాఫ్ ది ఆర్డినరీ గుళ్ల గూర్చి అడగాలి, అలంపురి జోగులాంబ?" అడిగాడు శ్రీదేవి భర్త.

"చెక్," అన్నది మీనాక్షి.

"ఇంకా, మైసమ్మ, పోలేరమ్మ, అంకాళమ్మ ల్లాంటి వీధి చివర, చెట్లకింద వుండే గుళ్లని కూడా ట్రైచెయ్యండి. అంతెందుకు? ఊటీలో వున్న గుళ్లేవో మీకు తెలుసా? డెహ్రాడూన్లో? ఈయన అక్కడ కూడా హాజరు వేయించుకున్నారు," అన్నది మీనాక్షి.

"వెళ్లిన గుళ్ల వివరాలనన్నింటినీ, ఎప్పుడు ఏ గుడిని చూశావో రికార్డు చేసుకోకపోయావా, ఎక్కువ గుళ్లని చూసినవాడిగా గిన్నిసు బుక్‌లో కెక్కేవాడివి?" అన్నాడు శ్రీదేవి భర్త.

"నువ్వింకా కేలండర్లని కలెక్ట్ చేస్తున్నావా?" అనడిగింది శ్రీదేవి, మాట మార్చడానికి ప్రయత్నిస్తూ.

"ఏం కేలండర్లూ?" అడిగింది మీనాక్షి కొంచెం ఆశ్చర్యంగా.

"జనవరి రాగానే బట్టల కొట్లవాళ్లూ, కిరాణాకొట్ల వాళ్లూ ఇచ్చే కేలండర్లంటే వీడికి చాలా ఇష్టంగా వుండేది. పాతవాటిని కూడా పారెయ్యకుండా చాలా కాలం దాచి వుంచేవాడు," అన్నది శ్రీదేవి.

"సినిమాతారలంటే అంత మోజన్నమాట," అన్నాడామె భర్త, బావమరిదిని ఆటపట్టించడానికి కొత్త విషయం దొరికినందుకు ఆనందిస్తూ.

"అది ఇప్పుడు. వీళ్ల చిన్నప్పుడు అన్నీ దేవుళ్ల కేలండర్లేగా!" అన్నది అత్తగారు.

"మా యింట్లో కాలెండర్లన్నీ నేను తగిలించినవే. దేవుళ్ల పటాలు కిచెన్లో. అజంతా ఎల్లోరా పెయింటింగులు లివింగ్ రూంలో. సీనరీలు బెడ్రూంలో. పిల్లల గదుల్లో పోస్టర్లు వాళ్ల యిష్టం,'' అన్నది మీనాక్షి గర్వంగా. వివేక్ చిన్నగా నవ్వి ఊరుకున్నాడు.

"చూడు ఆ నవ్వు, వివేకానందుడిలాగా!" అన్నది శ్రీదేవి.

"పుట్టిన లగ్గం ప్రకారం వీడి పేరు 'వ'తో మొదలవ్వాలంటే, వివేకానంద్ అని మా నాన్న ప్రతిపాదించారు. మీ మామగారు, వీడు సన్యాసవుతాడేమోనని భయపడి 'ఆనంద్'ని కలపనివ్వలేదు,'' అన్నది మీనాక్షితో వివేక్ తల్లి.

★ ★ ★

మళ్లీ అందరూ కలిసింది వివేక్ వాళ్లింట్లో, అతణ్ణి హాస్పిటల్నించీ తీసుకువచ్చిన తరువాత.

"అంత పెద్ద యాక్సిడెంటయినా ఎముకలేవీ విరక్కపోవడం మన అదృష్టం,'' అన్నాడు వివేక్ తండ్రి.

"ఏమదృష్టమో, అట్లా హాస్పిటల్లో కన్ను తెరవకుండా రెండురోజులు ఐసీయూలో వాణ్ణి చూస్తే గుండె తరుక్కుపోయింది,'' అన్నది అతని తల్లి కళ్ల నొత్తుకుంటూ.

"ఇంకా నయం. మీరంతా కూడా అతనితోపాటు కార్లో వున్నారు కాదు,'' అన్నాడు శ్రీదేవి భర్త మీనాక్షినీ, వాళ్ల పిల్లలనీ చూస్తూ.

"ఆ గుడి కెళ్లకుండా వుండుంటే అసలీ యాక్సిడెంటయ్యేదా?'' అన్నది మీనాక్షి. "ఇక నుంచీ గుళ్ల వెంట తిరగడం తగ్గించుకోండి,'' అభ్యర్థనతో కూడిన ఆదేశాన్ని జారీచేసింది.

"యాక్సిడెంట్ అవ్వాలని రాసుంటే ఎలాగోలా అయ్యేది. రోడ్డు మీద కాలు పెట్టాలంటేనే భయంగా వుంది,'' అన్నది శ్రీదేవి, 'గుడికెళ్లొద్దంటూ అనవసరంగా పాపాన్నెందుకు మూటగట్టుకుంటావని మరదలికి సూచిస్తూ.

"ఇప్పటిదాకా చూసిన గుళ్లు చాలదా? ఇంకా ఎన్ని గుళ్లకెళ్లాల్ట?'' అన్నది మీనాక్షి భర్తని నిలదీస్తున్నట్లుగా.

"ఇప్పటిదాకా చూసిన సినిమాలు చాలదా?'' అని ఎవరూ ప్రశ్నించినట్లు వివేక్కి గుర్తులేదు కొత్తగా వచ్చిన సినిమా కెడదామన్నప్పుడు. ఎందుకంటే, అన్ని సినిమా కథలకూ రామాయణమే మూలం అని నిరూపిస్తూ హీరోయిన్ని విలన్ బారి నుంచీ రక్షించడానికి హీరో చేసే యుద్ధం ప్రతీ సినిమా క్లైమాక్సులోనూ ఉంటుంది మరి! గుడి కెడదామన్నప్పుడు మాత్రం భిన్నత్వంలో ఏకత్వం కనిపిస్తుంది- దేవుడు సర్వాంతర్యామి కాదా అంటూ. 'ఒక సూర్యుండు సమస్తజీవులకు తానొక్కొక్కడై తోచు' రీతిని వేరే రూపాలనేవి చూసేవాళ్ల దృష్టినిబట్టీ ఉంటయ్యని వాదిస్తారు కూడా. 'ఇన్ని గుళ్లు చూశావ్, ఇంకా ఏమున్నయి చూసేందుకు కొత్తగా?'' అని తననింతవరకూ ఎవరూ ప్రశ్నించక పోవడం తన అదృష్టం అనుకున్నాడు - పక్కమీద వెల్లకిలా పడుకోబెట్టిన తన పొజిషన్ నుంచీ ఆ బెడ్రూంలో చుట్టూ నిలబడ్డ వారందరినీ చూస్తూ.

తల్లి చదవగా అతను విన్న స్తోత్రాల్లోనూ, నామాల్లోనూ ఆ దేవతకు మెరపువంటి శరీరమనీ (విద్యుల్లతా విగ్రహే), నాలుగు చేతులనీ (చతుర్భుజే), మెరిసిపోయే



కిరీటమనీ (కురువిందమణిశ్రేణీ కనత్కోటీర మండితా), చేపల్లాంటివో (వక్త్రలక్ష్మీ పరీవాహచలన్మీనాభలోచనా) లేక లేడిపిల్ల కళ్లవంటివో (బాలకురంగ లోలనయనే) కళ్లనీ, సంపెంగరేకుల వంటి ముక్కు అనీ (నవచంపక పుష్పాభనాసా దండవిరాజితా), దొండపండు వంటి పెదాలనీ (నవవిద్రుమబింబ శ్రీన్యక్కారిరదనచ్ఛదా) వర్ణనలున్నయ్. ఆఖరికి, ఆమె ఆ శివుని మనస్సుని దోచుకున్నటు వంటి మందహాసం గలదని కూడా వర్ణన ఉన్నది (మందస్మిత ప్రభాపూర మజ్జత్కామేశమానసా). అతను చూసిన కాలెండర్లలోని దేవతల బొమ్మలూ, గుళ్లల్లో విగ్రహాలూ ఆ వర్ణనలకి తగ్గట్టుగానే వున్నయ్- కళ్లు తెరిచి వుంచి చూడలేని ఆ ప్రకాశాన్ని మినహాయించి. అతన్ని గుళ్ల వెంట తిప్పింది మాత్రం తల్లి నోట్లోంచి విన్న 'స్మితదంత పంక్తి రుచిరాం,' 'శుద్ధ విద్యాంకురాకార ద్విజ పంక్తిర్ద్వయోజ్వలా' అన్న వర్ణనలు. వాటికి అర్థం తెలుసుకున్నప్పుడు ఆ వర్ణనలకి రూపకల్పన చేసిన చిత్రపటాలుగానీ విగ్రహాలుగానీ ఎక్కడయినా ఉన్నాయేమో చూద్దామని అతనికి కలిగిన ఆలోచనాను. తేలికగానే కనుక్కోవచ్చుని ముందతను కనిపించిన కేలండర్లన్నింటినీ పరీక్షించాడు. ఇంటర్నెట్లో బొమ్మలు చూశాడు. అన్ని చిత్రపటాల్లోనూ అమ్మవారి రెండు పెదాలూ కలిపే



వున్నాయ్. వాటిల్లో చిరునవ్వు కనిపించిందిగానీ, ఎక్కడా కనిపించని 'స్మిత దంత పంక్తి రుచిరాం' అతణ్ణి అన్వేషణలో భాగంగా గుళ్ల వైపు దారి తీయించింది. ఇప్పటిదాకా చెక్కబడిన ఏ అమ్మవారి విగ్రహానికయినా ఆ శిల్పికి ఆ అమ్మవారు అలా సాక్షాత్కరించి వుంటుందా, దాన్నాతడు ఆ శిల్పంలో మలచగలిగాడా అన్న కుతూహలమే అతని అన్వేషణకి కారణం. ఎన్నో గుళ్లమెట్లని ఎక్కి, దిగిన తరువాత అది కవుల కల్పనే తప్ప రూపకల్పనగా ఎక్కడా కనిపించదని అనిపించి అతణ్ణి ఇప్పుడు నిరాశ ఆవహించింది.

అతను ఆలోచనల మధ్యలో తండ్రి బెడ్రూం బయటకి వెళ్లడాన్ని గమనించలేదుగానీ, గది బయట నుండే ఆయన, "ఏమే, కాఫీ ఇస్తావా?" అనడం వినిపించింది.

తల్లి వివేక్ మంచం పక్కనుండే, "కాఫీ ఇస్తానుండండి," అన్నది.

"కాఫీ ఇస్తున్నావనుకున్నాను," అన్నారాయన. శ్రీదేవి పెద్దగా నవ్వింది. వివేక్ పెదవుల మీద నవ్వు రాబోయిందిగానీ, కొద్దిగా వాచిన కింది పెదవి నెప్పి పుట్టడం వల్ల ఆగిపోయింది. "ఏమిటి నవ్వుతున్నావ్?" అంటూ ఆయన బెడ్రూంలోకి వచ్చారు. శ్రీదేవి నవ్వు నాపుకుంటూ వాళ్లిద్దరి సంభాషణని రిపీట్ చేసింది.

"ఇద్దరు చెవిటివాళ్లు రోడ్డు మీద ఒకరికొకరు ఎదురుపడ్డార్ట. 'ఏవండీ, షికారుకేనా?' అన్నాట్ట ఒకడు. 'అబ్బే లేదండీ, ఊరికేనే షికారుకి,' అన్నాట్ట రెండవవాడు. దానికి మొదటివాడు, 'అలాగా, షికారు కనుకున్నానులెండి,' అన్నాట్ట. అలా ఉన్నదన్న మాట ఈ తంతు!" అన్నారాయన.

వివేక్ తల్లి ఫక్కున నవ్వింది. తెలియనివాళ్ల ముందు పళ్లు కనపడకుండా పెదవులు కలిసి వుండేట్లు చేసే మందహాసం కాదది. అమందానంద కందళిత హృదయారవిందపు పరిమళాన్ని తనకు కావలసిన వాళ్లకు పంచుతూ సరస్వతీదేవి వీణానాదం కన్నా

మధురమైన శబ్దం చేస్తూ నోరారా నవ్విన నవ్వు (నిజ సల్లాప మాధుర్య వినిర్భత్సిత కచ్ఛపీ)!

వివేక్‌కీ, శ్రీదేవికీ ఆయన ఆ జోక్ వేయ్యడం, దానికి ఆవిడ అంతలా నవ్వడం ఎన్నవసారో గుర్తులేదు గానీ, ఈనాడు మాత్రం వివేక్ వింతగా చూశాడు. ఆ గది నిండా ఆమె పంచుతున్న పలు వరుసల కాంతిని (స్మితదంత పంక్తి రుచిరాం) చూసి, 'శుద్ధ విద్యాం కురాకార ద్విజపంక్తిర్ద్వయోజ్జ్వలా'కి సారూప్యతని (షోడశాక్షరి ఆమె పలువరుస) అమ్మ ముఖంలో చూడకుండా ఎన్ని గుళ్లల్లో వెదికాను? అమ్మ నవ్వుని విన్నాను గానీ నవ్వేటప్పుడు ఆమె ముఖాన్ని ఎప్పుడూ గమనించ లేదా!' అని ఆశ్చర్యపోయాడు. 'చిన్నప్పుడు లాల పోసేటప్పుడూ, జోల పాడేటప్పుడూ, గోరుముద్దలు తినిపించేటప్పుడూ, కోరి ముద్దులు కురిపించేటప్పుడూ షోడశాక్షరులు ఆమె నోటి ద్వారా పలికించిన రసరాగ ఝరులు చెవి ద్వారా చేకూర్చిన ఆనందం, ఆమె నవ్వుకు మెరుపద్దిన ఆ పలువరుసల కాంతి తన కన్నులలో నింపిన ప్రశాంతతతో పోటీపడి వుంటుందా?' అని ఆలోచనలోపడ్డాడు. 'పుట్టిన మొదట్లో కొన్నాళ్లు పూర్వజన్మ వాసనలుంటాయనీ, రోజులు గడిచేకొద్దీ అవి మాసిపోతాయనీ అంటారుగానీ, పసిబిడ్డగా వున్నప్పుడు తల్లి మాటా, స్పర్శా, ఉనికీ కలిగించే ప్రశాంతత పెద్దయేకొద్దీ మనసు మూలల్లో మరుగున పడిపోతుందని గమనించరెందుకో! పూర్వజన్మలని సంశయాత్మకం అనేవాళ్లు కూడా బాల్యానికి తల్లితో ముడిపడి వున్న అపూర్వ సంబంధాన్ని నిస్సందేహంగా ఒప్పుకుంటారు గదా!' అని కూడా అనుకున్నాడు. 'సుర రక్షకుని జూచు చూడ్కులు చూడ్కులు' అని పోతన అన్నాడుగానీ తనయితే, 'జనని నవ్వుల జూచు జన్మము జన్మము' అనేవాడన్న నిర్ణయానికి అతనొచ్చాడు.

అతనికెందుకో, ఈ ప్రపంచంలో 'స్మితదంత పంక్తి రుచిరాం' గూర్చి అన్వేషణ చేసినవారిలో తను ప్రథముడు కాడన్న నమ్మకం కలిగింది. వివేకానందుడు గురువైన రామకృష్ణ పరమహంసని అడిగే వుంటాడు- ఆ దేవి దివ్యమైన పలువరుస నెప్పుడు చూడగలనని. పరమహంస, 'నీకు చూడాలని రాసి వుంటే ఆమె అనుగ్రహం కలక్కపోదు,' అని చెప్పే వుంటారు. ఆయనకేమోగానీ, నాకు మాత్రం ఆ అనుగ్రహం ఇవ్వాళ కలిగింది- కాదుకాదు. ఆ అనుగ్రహం ఎప్పటినించో వున్నదన్న జ్ఞానం ఇవ్వాళ కలిగింది. ధన్యుణ్ణి, అనుకుని చేతులెత్తబోయాడు జోడించి నమస్కారం పెట్టడానికి.

"చేతికి కట్టుంది, ఎత్తకండి," అని వారించింది మీనాక్షి. "ఇప్పుడు ఉన్నది గుళ్లోకాదు, ఇంట్లో, తెలుసా?" అని ప్రశ్నించింది- యాక్సిడెంటయిన తరువాత అతనికి కలిగిన షార్ట్ మెమరీ లాస్ సమస్యని గుర్తుపెట్టుకుని, ఇంకా ఈ లోకానికి అతను పూర్తిగా రాలేదేమోనన్న ఆదుర్దాకి కొద్దిగా భయం తోడైనందు వల్ల.

"కంగారుపడకు. 'మా ఆయనకి గుళ్లపిచ్చి' అనే అవకాశం నీకింక ఇవ్వను," అన్నాడు వివేక్. ❋



శ్రీ శివకుమారశర్మ స్వస్థలం గుంటూరు. నటించడం, నాటకాలు రచించడం, శాస్త్రీయ సంగీతం వినడం, పాడడం హాబీలు. రచన, స్వాతి, తెలుగు నాడి పత్రికలలో కథలు ప్రచురించ బడ్డాయి. వృత్తిరీత్యా మెకానికల్ అండ్ ఏరోస్పేస్ ఇంజనీర్. హెర్న్‌డన్, వర్జీనియాలో నివాసం.

# I am Plural

*Hema Karunakaram*

I'm center stage at Hill Auditorium at the University of Michigan in Ann Arbor. Dripping in sweat, as 4,000 people watch. The lights go out, and I beam.

It's another successful Indian American Student Association (IASA) show - the largest student-run production in North America, they say - and I'm doing something I love with 250 other students who love it too. We're celebrating Indian culture through dance, and a sold-out auditorium is cheering us on, supporting us.

Then why can't I wait to get off stage? Why can't I wait to get out of these Indian clothes, away from this Indian crowd? When did something I wanted so passionately to show off become at the same time something I sought to distance myself from?

In Southeast Michigan, I grew up among a relatively large Indian-American community, full of parents who pushed their kids toward similar interests and inculcated a similar sense of Indian culture in them. While I loved all the Indian things I did, I knew not if all of my Indian peers felt the same way. But I also had plenty of friends who weren't Indian, plenty of people with whom I could share everything I loved about my heritage. At school, teachers






would ask questions about India, and I loved answering. Friends would mention Indian dance, and I loved showing off.



And then I came to (University of) Michigan, where everything was amplified. There were Indian Americans everywhere who wanted to do Indian-American things all the time.I got to share my passion with others who'd been raised with them too, and we were collectively sharing our passions with the rest of the campus community.I knew being a part of these groups and these shows would pull me even more deeply into the Indian-American community. I knew I'd be spending a lot of time with other brown people. But that was okay. I had plenty of other interests and aspirations, too.



Fast-forward a few years to a different state, a different lifestyle - a different roommate who asks me whether I've ever spent a lot of time away from home with people who weren't Indian. Would I have trouble adjusting?

I was appalled. Sure, I knew the stereotypes within the Indian-American community at Michigan - that all of our friends are also Indian-American, and that we spend most of our free time doing Indian-American things. But I never realized before that this stereotyping transcended ethnic, racial, economic, and geographical divides.

I never realized that that's why I couldn't wait to get off stage at the end of the successful show.

Stereotyping is inherently never positive, from an outside perspective. But there's something to



*Hema is a senior at the University of Michigan studying Environmental Engineering. She hopes to pursue a career in corporate sustainability. Hema is also active in the Indian music and dance community in Michigan and often shares her experiences with others through her writing.*

be said for behavior that reinforces stereotypes from the inside. On our campus and far beyond it, our country is ethnically and racially diverse -it's also divisive.

We, Indian Americans, are told we're a "model minority." We are stereotyped as high-achieving, as pre-meds, pre-laws, engineers, with crazy families and crazier weddings. These assumptions are problematic enough on their own, but when all the brown kids are sitting together in the dining hall, when they're all studying together, going to Indian show practices together, going to Indian parties together, you have to wonder: Are we trying so hard to preserve our diversity that we're overcompensating by being divisive?

Finding your community, finding the people who make you feel comfortable and accepted is so important in college. These are the people who share your interests, your struggles -the people who "get you." But just as important is the understanding that there is so much this country has to offer that is beyond your community. That as important as it is to dance your heart out to Bollywood music in Hill Auditorium with 250 people who "get you," it's also important to know that there is so much beyond the walls of this auditorium. There is so much beyond the 4,000 people watching who may or may not "get you." There is a sea of people out there who don't "get you," and it's OK to step out of your comfort zone, out of your community and show them why you love doing what you do.

When I get off that stage, I'm not truly distancing myself from the Indian American community. I can never really do that. This community has raised me, has taught me to love my music and my dance and every aspect of my culture. But it has also reminded me that there is a whole world beyond the Indian American community. I cannot speak for the entire Indian American community, but I can tell you who I am.

I am Indian, I am brown, but make no mistake: I'm more than that, too. The people I surround myself with are brown, and they are also Black, white, Asian, Latino, Middle Eastern, biracial and multi-racial. They are straight, gay, men, women, and gender-queer. They are musicians; they are athletes; they are politicians, volunteers, scientists.

And they remind me that as important as my heritage, my traditions, and my culture are to me, so is being a global citizen.

*Edited from Hema's column in The Michigan Daily, University of Michigan's student newspaper.*

# We are the ABCCCD!

*Sneha Kalluri*




> ***"So why does your mom wear that dot on her fore-head?"***
> ***"So when she comes to school to pick me up, I can spot her really easily."***

Adorable is the first word that comes to mind when watching this Yatra.com commercial of a young Indian boy explaining to his American friend his interpretation of the bindi. The caption then reads "Before they forget their roots, take them home more often." While the advertisement may have been a humorous exaggeration or perhaps a new found utilitarian approach to the sacred Hindu custom, many Indians raised in the United States have faced a similar question at least once in their lifetime, myself included. We are derogatorily termed ABCDs.

In the past, the American-born confused Desi was a stereotype, known to be disconnected with his/her culture and Indian roots. Little awareness of Indian language, culture, and traditions was the overall characterization of Indians born and/or raised in the US. But the truth is that time has seen a massive growth in youth cultural recognition and involvement in the United States. From dance teams to school organizations to annual conventions (such as TANA Samba-raalu), Indian culture is now the means for learning, bonding, and growth for today's youth.

A variety of factors have effected the change in cultural awareness in the United States over time. The primary reason for many children's increased involvement is most com-

monly parents' emphasis on cultural retention. In my case as well, my parents were the predominant enforcers of tradition in my childhood. Though I was born in the United States, Telugu was my first and only language until pre-school aware that the onset of my schooling could deter me from my bilingual capabilities, my parents created a rule, which they still enforce to this day. With this rule, we were to only speak Telugu at home among family and to friends who also spoke the language. Questions and sentences made in English would not be acknowledged or responded to until phrased in our mother tongue.

As a child and even as a pre-teen, this rule was annoying to say the least, because I had thought that being Indian was just not "cool." But as I got older, I realized that being multilingual was, in fact, one of the coolest things about growing up in the United States. Because I had grown up in a community with little diversity, I soon realized how invaluable my parents' rule was. Having the best of the both worlds not only helped me broaden my cultural knowledge but also helped me to grow closer to my family and relatives from India. I loved that I could have just as much fun hanging out with my cousins in India as I did with my friends in the US. Similarly, regular involvement with the family in cultural activities, whether it is a major festival or simply a Telugu movie night, is key in helping the youth to better understand and enjoy their heritage.

Not only did families collectively strive to emphasize the importance of culture within their homes, but society has also buttressed the massive growth of and participation in many cultural organizations, clubs, and extracurricular



activities, especially for the youth. TANA, Manabadi, Bal Vikas, and Spoorthi are just a few of Dallas's organizations that have been successful in teaching cultural fundamentals, and in forming a synergistic community of supportive, young individuals to further their cultural awareness and connectedness. As I have been learning and performing Carnatic and light music for nearly 10 years, I have met and sung with many others who share the same interests and musical goals. Being a part of a large cultural network has drawn me closer to my roots and expanded my knowledge immensely. Likewise, Indian dance teams, student associations, and religious organizations have allowed US youth to experience ethnic appreciation as well as constructive interaction among individuals of similar backgrounds.

Though familial and societal efforts in progressing youth cultural consciousness are just a few of the initiatives taken, their efficacy is undeniable. Youth membership and involvement in Indian student associations and organizations is extremely common and educationally beneficial. In fact, a vast majority of today's Indian youth shows a strong involvement in both US and Indian cultures despite their perceived dichotomy.


There is nothing "confused" about our generation. We are the American Born "Clear, Composed and Confident" Desis - who show proficiency in their home culture as well as the diverse social culture around them, but strive for further tradition-based learning with age and experience. With the support of their family and society, they are individuals who contradict past ABCD stereotypes with their skillful awareness of Indian language, culture, and traditions with effortless integration into their current society.



*Sneha Kalluri is a Dallas native and pre-med Biology major at The University of Texas at Dallas. Her future goals include a career in medicine and service in the field of public health in low socioeconomic areas. Additionally, she has been learning and performing Carnatic music for the past 10 years and regularly sings Carnatic and light music at various religious, cultural, and radio events in the DFW area. Apart from singing and studying, Sneha enjoys learning new languages and being an active volunteer and member of the local Indian community.*


# విజయవిలాసం
# చేమకూర వేంకటకవి

డా॥ అక్కిరాజు సుందరరామకృష్ణ




'స్పర్ధయావర్ధతే విద్యా' అన్న ఆర్యోక్తి జగద్విదితం. నిజంగానే చేమకూర వేంకటకవి సాటి కవులతో స్పర్ధ వహించి ఈ కావ్యం వ్రాసినట్లు చదివితే అర్థం అవుతుంది. నా కావ్యంలో ప్రతి పద్యం చమత్కారం చూపుతానన్నాడు. చూపాడో, లేదో జాగ్రత్తగా చదివితే చివరకు నిజమేననిపిస్తుంది. 'ఎంతవారలైన సమకాలపు వారలు మెచ్చరే గదా,' అని వాపోయిన కవిగూడ ఈ వేంకటకవే!

ఈ రోజులేగాదు, ఆ రోజుల్లో గూడా ప్రాంతాలూ, మతాలూ, ముఖ్యంగా కులాలు కవులకు చాలా అడ్డువచ్చాయి. వీటినన్నిటినీ అతిక్రమించి ఆంధ్ర సాహిత్యంలో ఒక వెలుగు వెలుగుతున్న కవులు వసుచరిత్రకారుడూ, ఈ వేంకటకవీ అని నా అభిప్రాయం. వీళ్ల చరిత్ర చూస్తుంటే, ఇప్పటికన్నా అగ్రవర్ణాలలో దురహంకారాలుండి ఉండేవని స్పష్టమౌతుంది. రాజాశ్రయాలు ఉన్నవాళ్లు మాత్రమే ప్రకాశించారు. మళ్లీ ఆ ఆశ్రయింపులలో కూడా 'మతాలు' వచ్చి కూర్చున్నాయి. మతాలు మార్చుకున్న కావ్యాగ్రేసరులున్నారు. అంటే మన తెలుగులకు మతం బుచ్చుకోవడం తరతరాల నుంచీ వస్తున్న సంప్రదాయమేనన్న మాట. నిలువుబొట్లు, అడ్డబొట్ల మూలంగా యుద్ధాలే జరిగాయి. అందుకే మహా క్రోధంతో, ఆవేశంతో, అంత మహా జ్ఞానీ, భక్తుడైన వాడు, రాయలవంటి వారిచే స్తుతమతియైనవాడు మహాకవి ధూర్జటి- 'రాజుల్ మత్తులు, వారి సేవ నరకప్రాయంబు...' అంటూ కుండ బద్దలు కొట్టినట్లు చెప్పాడు. ఎవరెన్ని చెప్పినా, కవులూ, కవుల మన స్తత్వాలూ- ఇప్పుడు రాజులు లేరు కాబట్టి ప్రభుత్వాల మనస్తత్వాలూ ఆనాడు ఎలా ఉన్నాయో, ఈనాడు గూడా అలానే ఉన్నాయి. మానవుడి మనస్తత్వం చాలా విచిత్రం. ఆశ్రయింపు లేకుండా



డా. అక్కిరాజు సుందర రామకృష్ణగారు బహుకళాకోవిదులు. అనేక పౌరాణిక పద్య నాటకాలలో, భువనవిజయ సభలలో నటించి దేశవిదేశాలలో పేరెన్నికగన్నవారు. ఎన్నో సినిమాల లోనూ, టీవీ ప్రోగ్రాములలోనూ నటించి అవార్డులందుకొన్నారు. ఆహ్వానిత వక్తగా దేశ విదేశాలలో ప్రపంచస్థాయి సభలలో పాల్గొన్నారు. టీవీలోనూ, ప్రత్యక్ష సభలలోనూ వ్యాఖ్యానాలు, ప్రవచనాలు చెప్పారు. గాయకునిగా శ్రావ్యమైన తెలుగు పద్యాలను, గేయాలను రికార్డు చేసి సీడీలుగా వెలువరించారు.
పిల్లల కోసం వీరు తయారుచేసిన చిన్నారి గేయాలు, వేమన పద్యాల సీడీలు ప్రజారణ పొందాయి.
కవిగా అనేక పద్యకృతులను ప్రచురించారు.

బ్రతుకలేడు. కవియైనవాడు అసలు బ్రతుకలేడు. ఒకవేళ ఆశ్రయింపు లేకపోతే కూపస్థ మండూకం అయిపోతాడు.

ప్రాచీన కావ్యాలలో చాలావాటికి పేర్ల చివర్లలో 'విలాస'మనో, 'చరిత్ర' అనో, 'ఉపాఖ్యానము' అనో, 'సారసంగ్రహం' అనో కనబడుతుంది. అలా వెలసిన కావ్యాలలో 'విజయవిలాసం' చుక్కల్లో చంద్రుడు లాంటిది. సామాన్యంగా విలాస కావ్యాలలో దివ్య నాయకుల మహిమలూ, దివ్యాదివ్యుల లీలలూ, భక్త శేఖరుల భక్తిచర్యలూ, ధీరోదాత్తుల వీరగాథలూ, ధీరలలితుల శృంగారచేష్టలూ వర్ణింపబడు తుంటాయి. అయిత విలాస శబ్దం శృంగారపరంగా ధీరలలితులకు అన్వయించినంతగా, యితరులకు వీలుపడదు. ఈ విజయవిలాసం సార్థకమైన పేరుతో వెలసిన కావ్యం. జయుడు అన్నా అర్జునుడు అని అర్థం చెప్పుకోవచ్చు. జయవిలాసం అని అనడం కన్నా విజయవిలాసం అని విన్నప్పుడే చెవులకు ఇంపుగా ఉంటున్నది.

విజయవిలాసంలో నాయకుడు ఒక్కడే. నాయికలు వరుసగా ముగ్గురు. ఉలూచి, చిత్రాంగద, సుభద్ర. ముగ్గురి కథలలో వైవిధ్యం చూపాడు వేంకట కవి. ముగ్గురూ కన్యలే! లజ్జా యౌవనాలు కన్యలకు సహజ లక్షణాలు. అటువంటి సహజ లక్షణాలను మహా ప్రతిభా రచనాకౌశలంతో వర్ణనలను చేశాడు చేమకూర. అయితే ఈ ముగ్గురిలో ఉలూచి ప్రగల్భ. ప్రగల్భను ప్రౌఢ అని కూడా ఆలంకారికులు వ్యవహరిస్తారు. ప్రగల్భ అంటే 'స్మరాంధాగాఢతారుణ్యా సమస్త రతికోవిదా! భావోన్నతా దరవ్రీడా ప్రగల్భా క్రాంత నాయికా' అని సాహిత్యదర్పణ. సంపూర్ణ యౌవనంతో విజయుణ్ణి ఆకర్షించి మాయాబలంతో తన అంతఃపురానికి తీసుకుపోయి, వాగ్విలాస వైభవం



తో రతిసౌఖ్యాలు ఓలలాడిన ప్రౌఢ ఉలూచి.

ఇక చిత్రాంగద అచ్చమైన ముగ్ధ. తండ్రిచాటు బిడ్డ. ఆమె సౌందర్యాన్ని జూచి అర్జునుడు పెండ్లికై తాపత్రయపడ్డాడేగాని, ఆమె లజ్జావతిగానే కనిపి స్తుంది. సమధిక లజ్జావతి కావడం ముగ్ధకు ముఖ్య లక్షణం. ముగ్ధ సిగ్గుతో రతివైముఖ్యాన్ని ప్రకటించినా, అటువంటి దాని పొందు నాయకునకు చాలా సౌఖ్య ప్రదం, ఆనందదాయకం అని వాణికుల నిర్వచనం. చేమకూర చిత్రాంగద విషయంలో అలానే వర్ణనలు చేశాడు.

*అగ్గెడు వెనక్కకుంబయికి నీడ్చిన పైట దొలంగ*
*జేయగే*
*లొగ్గెడు, రెమ్మిపోకముడి యూడ్చిన గ్రుంగిలి రెండు*
*కొంగుల*
*బిగ్గనడంచుచున్ విడిచిపెట్టదు; బాలననంగనేమి?*
*సిగ్గుకు సిగ్గులే, దిటులజేసిన పిమ్మట నుండవచ్చునే*
**(2-30)**

అలాగే-

*డాసిన నింగితం బెఱిగి డాయక నేరక, తత్తరంబునం*
*జేసిన సేతకున్ బదులు సేయనెఱుంగక, మేను*
*మేనితో*
*రాసిన యంతనే కళలు రంజిలి కౌగిలి చాల*
*యుండెబో యా సుఖమింత యంత మననైనదిగాదు*
*గదయ్య క్రీడికిన్!*
**(2-34)**

విజయ విలాసంలో మాట-పలుకు లేని బొమ్మ, విజయుడి ఎదకెక్కిన కొమ్మ ఈ చిత్రాంగద.

ఇక సుభద్ర మధ్యానాయిక. ‘మధ్యా విచిత్ర సురతా ప్రరూఢ స్మరయౌవనా, ఈ షత్ప్రగల్భ వచనా మధ్యమా వ్రీడితామతా’ (విశ్వనాథుడి సాహిత్య దర్పణం). నిండు జవ్వనంతో అర్జునుణ్ణి వశపరచు కుంది. రహస్య వివాహంలోనే కాక, రథసారథ్యంలో కూడా తన ఈషత్ ప్రాగల్భ్యాన్ని చేతలలో, మాటలలో ప్రకటించింది ఈ సుభద్ర! విజయుణ్ణి చేపట్టిన తర్వాత నవోఢగానున్న ఆమె ‘ప్రౌఢ’గా మారిందన్న



చేమకూర చమత్కారం చూడండి.

నొక్కి పలుమొన పలుమొన నొక్కనేర్చె
నంటి గోరులచే కళలంట నేర్చె
జొక్కి బిగికౌగిలింతల డొక్కనేర్చె
జెలువుడు నవోఢ ప్రౌఢగా జేసెనపుడు

(3-225)

ముగ్ధ ప్రౌఢగా మారడానికి కొంతకాలం పడు తుంది. ఇక్కడ క్షణాల మీద ప్రౌఢగా పరిణతి చెందినట్లు చూపించాడు చేమకూర! ప్రౌఢాశృంగారం తో ప్రారంభమైన విజయవిలాసం మధ్యా శృంగారం తో ముగియడం, ఈ రెంటికీ వారధిగా ముగ్ధ శృంగారం నిబంధింపబడడం ఈ కావ్యంలోని రస సంవిధాన శిల్పం. చేమకూర పాకాన పడడమంటే ఇదే మరి!

ఈ విజయవిలాసంలో కథ తక్కువ. వర్ణన లెక్కువ అన్న సాహితీ విమర్శకుల అభిప్రాయం కాదనలేం! ప్రబంధాల్లో సామాన్యంగా మహాకవులైన వాళ్లం దరూ ఊహావైభవం, భావగాంభీర్యం, రచనా సౌందర్యం ప్రదర్శిస్తుంటారు. ఊహా వైభవానికి రాయలూ, భావగాంభీర్యానికి పెద్దన, రచనా సౌందర్యానికి భట్టుమూర్తిని ఉదాహరణగా మనవాళ్లు చెబుతుంటారు. చేమకూర కవి రచనా సౌందర్యాన్ని ఆరాధించినవాడు. దానికితోడు గొప్ప శబ్దోపాసకుడు. శబ్దాలంకారాలను సార్థకంగా వాడడం, శ్లేషోక్తికి వక్రోక్తిని అండగా నిల పడం, ఇతర రచనలో విశేష లక్షణాలుగా కనబడతాయి. మాటల ఒడుపు, విరుపు, కదుపులలో ఈతడు చూపించినంత చమత్కారం, వైలక్షణ్యం- ఎవరూ చూపించలేకపోయారనడం సత్యదూరమేం గాదు. అందుకే-

ప్రతి పద్యమునందు, చమ
త్కృతి గలుగం చెప్పనేర్తు; వెల్లడ బెళుకౌ
కృతి వింటిమి పాదముగా
క్షితిలో నీ మార్గమెవరికిని రాదుసుమీ

(1-50)

అని కృతిభర్తచే అనిపించుకున్నాడు.

చేమకూర వేంకటకవిది శబ్దప్రధానమైన చిత్ర రచన కాదు. అర్థప్రధానమైన రసవద్రచన కాదు. శ్లేష చమత్కారప్రదమైన



శబ్దార్థభయప్రధాన రచన. మంచి బెళుకు శబ్దలక్షణం. చమత్కృతి శ్లేష లక్షణం. ఈ రెండూ కలిస్తే చేమకూర కవితాలక్షణం. ఉదాహరణకు శ్రీకృష్ణుడు సుభద్రతో కుహనాయతి రూపంలో ఉన్న అర్జునుని గూర్చి ఎలా అంటున్నాడో గమనిం చండి. ఇటువంటి రచన మనకు వేరే కావ్యాలలో చూడడం అసంభవం అని నా అభిప్రాయం.

కామాది స్ఫురణమ్ములెల్ల నడగంగాజేసి ధన్యాత్ము లా
స్వాముల్ వీరలు, వీరికిం పొదవు దేవన్ సేవ
గావింపు, మెం
తో మోదంబున నానతిచ్చి బలభద్రుండే నియోగించి
నాడేమో
చెప్పితినంచు నుండెదవు సుమ్మీ నీ మదిన్ సోదరీ!
(2-122)

ఇదీ శ్లేషతో కూడిన చమత్కారమంటే! 'కామాది స్ఫురణంబులెల్ల నడగంగాజేసి' అనడంలోనే అసలైన సౌందర్యం ఉన్నది. కామక్రోధాదులైన అరిషడ్వర్గాన్ని జయించిన వాడని యోగిపరమైన అర్థమయితే- కాముని యొక్క మొదటి రూపాన్నే జయించినవాడనీ, అంటే మన్మధుడు, జయంతుడు, వసంతుడు మొద లైన మహా సౌందర్యమూర్తులైన వాళ్లను మించినవాడనీ అర్జునుని పరంగా అర్థం వస్తున్నది. నిజానికి సుభద్రకు మాత్రం యోగిపరమైన అర్థమే స్ఫురిస్తుంది. మనకు, అంటే పఠితకు రెండో అర్థం గూడా స్ఫురిస్తుంది. అంతే గాదు, 'ఏమో చెప్పితినంచు నుండెదవు సుమ్మీ...' అన్న, అన్నగారి హెచ్చరికతో సుభద్రకు కూడా రెండవ అర్థం మరి గ్రహించాల్సి వుంటుంది. కానీ అలా జరగడానికి, ఆ పాత్ర యొక్క అప్పటి స్థితి ఒప్పుకోదు. ఇలా చమత్కారాలతో కూడిన శ్లేషలను చొప్పించడం లో పోటీపడ్డ కవులు, మొత్తం తెలుగు సాహిత్యంలో ఇద్దరే ఇద్దరు! ఒకడు వసుచరిత్రకారుడు, రెండవ వాడు చేమకూర వేంకటకవి.

## కొత్త సహసంపాదకుడు శ్రీనివాసులు బసాబత్తినకు తానాపత్రిక ఆహ్వానం



*నేను పుట్టింది శ్రీకాళహస్తి. పెరిగింది: ఇల్లేరమ్మ కథలులోలాగా మా కుటుంబం కూడా ప్రతి నాలుగు సంవత్సరాలకి ఒక ఊరు వెళ్తూ ఉండే వాళ్ళం. నా చిన్నప్పటి నుండి పొదలకూరు, రాపూరు, నెల్లూరు మరియూ సూళ్ళూరుపేట తిరిగాము. గత పదిహేను సంవత్సరాల నుండి అమెరికాలో నివాసం. డెట్రాయిట్‌లో ఒక పన్నెండు సంవత్సరాలు. అందులో ఒక అయిదు సంవత్సరాలు డెట్రాయిట్ తెలుగు లిటరేచర్ క్లబ్బుతో అనుబంధం. ప్రస్తుతం డాలసులో ఉద్యోగం మరియూ నివాసం. గత రెండు సంవత్సరాలుగా ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం వారి నెల నెలా తెలుగు వెన్నెల సాహితీ సభ్యత్వం మరియూ టాంటెక్స్ తరంగిణి కార్యక్రమానికి తెలుగు వన్ రేడియోలో వ్యాఖ్యాతగా కొనసాగుతూ ఉన్నాను. కథలు చదవడం ఇష్టం. కాలాస్త్రి బ్లాగులో www.kalas3.blogspot.com సినిమా, పుస్తక సమీక్షలు చేస్తూ అపుడపుడూ కబుర్లు రాస్తూ ఉంటాను.*

**This giant TANA welcome banner greeted the thousands of people who came to see Devi Sri Prasad concert at Prudential Center in Newark NJ.**





***Photo Courtesy: Sri Atluri***



# IDRF for Development Activities in Andhra Pradesh and Telangana

*Dr. Sasala Challa*

Telugu-Americans are empowering the needy people of India by joining with other NRIs through India Development and Relief Fund (IDRF), a tax-exempt nonprofit. IDRF puts power, not charity, in the hands of the poor people of India. Its programs span the entire country and address education, healthcare, women's empowerment, eco-friendly development, combating corruption, and disaster rehabilitation. With the help of Indian-American donors, IDRF has contributed over $25.3 million to the various development activities in India since its founding.

IDRF's board reflects India's diversity, including two Telugu-Americans, Dr. Sasala Challa of VA and Dr. Raghu Korrapati of SC. Telugu-American volunteers have been very active in IDRF, along with people from other communities. For instance, the past 13 years, IDRF volunteers in Boston have organized cricket tournaments and donated the proceeds to development projects in AP and other states. Mr. Raghu Verabelli initiated this tradition, which continues today.

Many donors have partnered with IDRF to give back to AP a personal way. Dr. Sudha lives in the US, but she has not forgotten her roots in West Godavari District: "I was born and raised in this area. The

*Dr. Sudha at Kindergarten*





*Fishermen children at school, Visakhapatnam*

Jayarama Educational Society school was started around 10 years ago from the land donation of 5 acres from my uncle. He had helped me with my own education, then he passed away. My classmate gave some donation for the school buildings. Now it is my turn to help the school to continue to improve," she remarked about her pet project. Dr. Sudha and her husband Dr. Swamy have worked with IDRF to sponsor the construction of new classrooms and a dining room for the school.

Pandu P from CA came to IDRF to support an NGO called Sahaj Seva Samsthan in Hyderabad. This NGO runs a school for slum children, a school for special-needs children, and a hospital. The hospital treats 25,000 patients a year but gives personal care to each, regardless of his or her ability to pay. Patient Mohammad Fayaz recently said, "We are satisfied with the hospital and staff. We are very happy." In 2013, thanks to Pandu's enthusiasm and his networking with other donors, IDRF sent a record amount to SSS to expand the hospital.

IDRF also provides dozens of elderly and disabled people with a loving home in Nidadavolu, Andhra. Kalyani is an intelligent lady, but she cannot walk. Her well-off family abandoned her because of her small legs. Today, she enjoys life at this home, run by Kasturibai Mahila Samajam. IDRF and its donors provide her with everything from medi-



*Laxmi and Ramudu at Oldage Home, Nidadavolu*

cation to clothing to special outings. She lives with other elderly ladies like Annapurna, Ramudu and Laxmi. Annapurna fled to this home when her daughter-in-law abused her. Today, she has a central role at the home, providing massage to her fellow residents.

IDRF leverages its donors' money to provide sanitation and nutrition to more than 9,000 tribal citizens in Indervelley, Adilabad District. With partner NGO, Shyamprasad Institute for Social Services, found that although many families have electricity, they have no bathroom facility. Anemia, jaundice, and malnutrition plagued them. For each Rs.100 IDRF contributes - for medical camps, eye camps, and kitchen gardens - the government donates Rs. 1500- to construct toilets! SISS and the beneficiaries also provide Rs 500 in cash and donated labor for each Rs. 100 IDRF provide. IDRF makes its donors' hard-earned money go as far as possible!

IDRF has also brought health to Chenchu tribal people in Kurnool District. Our mobile medical van, run by local NGO Sanghamithra Seva Samithi, serves thousands of people in year. In its first five years, the van's service cured 95% percent of tuberculosis cases, which had previously reached almost epidemic levels. Sanghramithra also trained local Chenchu people as community health workers, to assist their neighbors when the van is not available.

This is just a sample of IDRF's work in Telangana and Andhra Pradesh. There's a project to bring education to poor children in fishing communities with the Circle of Goodwill, Visakhapatnam. Thanks to the cricket-playing volunteers in




*Sanghamitra Mobile Clinic for TB in Tribal AP*

Boston, IDRF has helped build a hospital in Guntur District with Seva Bharathi Guntur and paid tuition costs for tribal students, with Gramabharathi, a NGO headquartered in Hyderabad.

We invite TANA members to review our projects, visit the project locations on a visit to India and join hands with IDRF to bring improvement to our less fortunate brothers and sisters in India.







## ముఖచిత్రం చిత్రకారుడు

# బాల భక్తరాజు

1974లో హైదరాబాద్‌లో పుట్టిన బాలభక్తరాజు మైసూర్ లలితకళా మహాసంస్థాన్ నుండి బిఎఫ్‌ఎ పట్టా పొందారు. చిన్నతనం నుంచి ఎంతో ఇష్టంగా వినాయకుడి బొమ్మలు వేసే బాలభక్తరాజు పదేళ్లుగా వినాయకుడిని అనేక రంగుల్లోనూ, అనేక భంగిమల్లోనూ చిత్రిస్తున్నారు. రంగుల్లోనే కాకుండా చార్‌కోల్‌తో కూడా గణేశుడి చిత్రాలు అనేకం చిత్రించారు. "గణేశుడు నా జీవితానికి స్ఫూర్తి. నా జీవితం, ఊపిరి, కల వేలకొద్దీ రంగుల్లో గణేశుడిని వివిధ భంగిమల్లో చిత్రించడం," అనే బాలభక్త రాజు 2007లో హైదరాబాద్ ఆర్ట్ సొసైటీ అవార్డు అందుకొన్నారు. కలకత్తా, బెంగుళూరు, న్యూఢిల్లీ, అమృత్‌సర్, ముంబయిలలో ఆర్ట్ ఎగ్జిబిషన్‌లు నిర్వహించారు.

**www.balabhaktaraju.com**









మహామనీషి

# ద్వారం వెంకటస్వామినాయుడు



"క్రియాసిద్ధిః సత్త్వే భవతి మహతాం నోపకరణే," అన్న భర్తృహరి మాటలు అక్షరాల లక్ష మాడల మాటలు.

కాకపోతే, అపస్వర వాద్యమని, నిరాధార వాద్యమని మన సంగీత విద్వాంసులు అనే వయొలిన్‌ను సాధించి, స్వాధీనపరచుకొని సుస్వరం పలికించి, శ్రోతలను తన్మయులను చేయడం శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి ఎలా సాధ్యమవుతుంది? అది ఆయన సత్త్వం! అది ఆయన సాధన! అదే ఆయన తపోదీక్ష! శ్రీ రాళ్లపల్లి వారన్నట్టు, 'ఏ సంగతి వాయించినా, ఎంత మృదువుగా, ఎంత ఘనంగా కమాను తీసినా, నాదంలో స్నిగ్ధత, గాంభీర్యం కొంచెమైనా చెదరక, దృఢ సంకల్పంతో, నిశ్చలమైన నమ్మికతో, ఏకాగ్ర దృష్టితో, బహిరంగమైన చేష్టలేమీ లేక 'ఫిడేలే తామై, తామే ఫిడేలై' నాదామృతపు సోనలు కురిపించిన నాయుడుగారు ఫిడేలు నాయుడుగారు,' అనే జనం హృదయాలలోనేగాక నాలుకపై నాట్యమాడడం సహజం.

ఆయన వాదనంలో గమకాలు, చాకుపట్లు, రవజాతి ఫిక్కాలు (పలుకులు) లాఘవంతో ప్రస్ఫుటంగా, నిండుగా, ఆకర్షణీయంగా ఉండేవి. లయ ఆయన రక్తం. ఆయన స్వర విస్తారం సాటిలేనిది. నోటిపాటలోని గమక విశేషాలను ఆయన కైవసం చేసుకొని, వాటికి తమ వాద్యవాదన విశేషాలు జోడించి పవిత్రమైన నాదంతో శ్రోతలు 'చేతనము లచేతనములై బరగ' వాయించేవారు.



ఆయన కర్ణాటక సంగీతంలోని రహస్యాలను– త్యాగయ్యగారన్నట్టు వాదవిద్యా రహస్యాలు– తెలుసుకొన్నది ఒక ఎత్తు; తాము ఊహించిన సంగీత కల్పనలను వయొలిన్ వాద్యంలో ఎంత అద్భుతంగా ప్రదర్శించడానికి వీలున్నదో అంత బాగా నాదం తీయడానికి పాశ్చాత్యుల వయొలిన్ టెక్నిక్‌ను పరిపూర్ణంగా తెలుసుకొనడం మరొక ఎత్తు. పడమటివారి నాదపుష్టిని, వయొలిన్ వాయించే తీరును మన సంగీతపు రుచుల పారిశుద్ధ్యం ఇసుమంతయినా చెడనీయక ప్రదర్శించేవారు.

పక్కవాద్యంగా వయొలిన్ వాయించడంలో ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. సమకాలికులైన గొప్ప గాయకులందరికీ ఆయన పక్క వాయిద్యం వాయించారు. గొప్ప వ్యక్తిత్వం, మనోధర్మం, విశిష్టశైలి గల ఆయన వయొలిన్ వాదన ప్రదర్శనకు పక్క వాద్యాలలో అవకాశం చాలా తక్కువ. కనుక తమ ఊహలను, కల్పనలను స్వేచ్ఛగా, విస్తారంగా, విస్మయావహంగా శ్రోతలకు వినిపించడానికి ఆయన స్వతంత్ర వాదనం (సోలో కచేరీలు) ఎక్కువగా జరిపేవారు.

ఆయన పలువురు శిష్య, ప్రశిష్యులను తీర్చిన కులపతి. ఆంధ్ర విశ్వవిద్యాలయం నాయుడుగారిని 'కళాప్రపూర్ణ' బిరుదుతో సత్కరించింది.

కన్నడనాడులో 1893లో పుట్టి, తెనుగునాట మనుగడ గడిపి, తమిళనాడులో స్థిరపడి, అర్ధశతాబ్ది పాటు సంగీత ప్రియులను ఓలలాడించి, అనేకానేక బిరుదులు పొందిన నాయుడుగారు 1964 నవంబర్ 25వ తేదీన తమ భౌతిక కాయం విడిచారు.

కథ

# లోయ

బి. అజయ్‌ప్రసాద్

నిన్ననగా వెళ్ళిన మనిషి ఇంతవరకు అయిపులేడు,' శీనుకు నిన్నటి నుంచీ ఇదే ఆలోచన. రాత్రంతా నిద్ర పట్టక అతడి మనసులో ఎన్నో ప్రశ్నలు. చీకట్లో మిణు గురుల్లా ముసురుతూనే ఉన్నాయి.

ఆచారి సంవత్సరాల తరబడి అక్కడి చెట్ల తోనూ, రాళ్ళ తోనూ అనుబంధం పెనవేసుకుపోయిన మనిషి. అక్కడ తప్ప ఎక్కడికెళ్ళినా ఉండలేక తిరిగొచ్చే మనిషి.



'అసమంటిది ఎవరో ఏదో అన్నారని, ఆడమనిషి తో రంకుతనం అంటగట్టారని- నిన్న మధ్యానమనగా వెళ్లిపోయాడు. వెళ్లే ముందు ఎవరికీ చెప్పను కూడా చెప్పలేదు.'

ఆచారి వెళ్ళిన దగ్గర నుంచీ శీనుకు ఒకటే ఆలోచన. తలనిండా సమాధానం దొరకని ప్రశ్నలు. ఆచారి కనిపిస్తే ఏవేవో అడగాలనుంది శీనుకు. ఉదయాన్నే లేచి కొండపైకి వెళ్ళి గొర్రెలకాపరులను, గుడికి వెళ్ళే దారిలో తెలిసిన బైరాగులందరినీ అడిగాడు. ఎవరినడిగినా తెలియదనే సమాధానం. లోయలో ఆచారితో కలిసి తిరిగిన ప్రదేశాలన్నీ వెతికి చూశాడు. అడివంతా గాలించాడు. ఆచారి లేని ప్రదేశాలు బోసిగా, ఒంటరిగా కనిపించాయి. వెతికి వెతికి కాళ్లీడ్చుకుంటూ చివరికి జయమ్మ గుడిసె కేసి నడిచాడు.

లోయ మధ్య ఏపుగా పెరిగిన మామిడిమాను ఆకుపచ్చ గొడుగులా ఉంది. చెట్టు కింద జయమ్మ రెల్లుగడ్డి గుడిసె చెట్టులో కలిసిపోయినట్టుగా ఉంది. గుడిసె ముందు చిన్న టీ కొట్టు.

శీను వెళ్ళేసరికి ఒంటిమీద పూనకం వచ్చినట్లు చెన్నమ్మను తిడుతోంది జయమ్మ.

"... మొగోనికేం ఎరుక ఆడదాని అగచాట్లు. నమ్ముకున్నందుకు నగుబాటు నీకే. పోయినోడు చెప్పనన్నా చెప్పాడా? ఆయన దారి ఆయన చూసు కున్నాడు. నీకు దారి లేకపాయె. అందుకే దేనికైనా రీతీ రివాజు ఉండాలంటారు..." ఆమె అరుపులు వెలువడే కొద్దీ కొట్లో కూర్చున్నవాళ్ళ మౌనం ఎక్కువవుతూ ఉంది. చెట్టుకొమ్మల మధ్య నుంచి కీచురాళ్ళ రొద నిరంతరంగా ఒకటే గుయ్యిమంటూ ఉంది. కొత్త పల్లి నుండి వచ్చిన మణెమ్మ మినప్పప్పు వడబోస్తూ ఒక చెవి అటుపారేసి జయమ్మ శాపనార్థాలు కుశాలుగా వింటోంది. చెన్నమ్మ అక్కడనించి వెళ్ళిపోవడం ఆమెకు సంతోషంగా ఉంది- ఆమె స్థానంలో తనకి పని దొరికిందని కావచ్చు.

కొట్లో ఎక్కడపని అక్కడే ఉండిపోయింది. బల్ల ముందు కూర్చుని టీ తాగుతున్న యాత్రికులు చెట్టు కొమ్మల మీద కోతుల గుంపుని వింతగా చూస్తున్నారు. శీను ఒకటి రెండు ఎంగిలి ప్లేట్లు, గ్లాసులు కడగడానికి ఒక పక్కనేసి, పొయ్యి మీద కెటిల్ నుంచి కొంచెం టీని గ్లాసులో పోసుకుని తాగబోతుంటే ఎదురుగా చెన్నమ్మ కన్పించింది. నిన్న పొద్దుట్నుంచీ ఆమె ఇంత ఎంగిలి పడలేదని గుర్తొచ్చి మనసుకు బాధ కలిగి టీ గ్లాసు ఒక పక్కన పెట్టాడు.




*అజయ్‌ప్రసాద్ 1972 జూన్ 9న జన్మించారు. వీరి మొదటి కథ మరుభూమి 24 జులై 2005 ఆదివారం ఆంధ్రజ్యోతిలో అచ్చ యింది. ఇప్పటివరకూ దాదాపు 35 కథలు రాశారు. ఓ ప్రైవేట్ కంపెనీ లో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగం చేస్తున్నారు. నివాసం విజయవాడ.*

*ajayprasanna@yahoo.com*

చెన్నమ్మ నిశ్శబ్దంగా పందిరి గుంజనానుకుని నిలబడి ఉంది. ముప్పై ఐదేళ్ళు పైబడ్డ వయసు. నేత చీర, శ్రద్ధ లేని జుట్టు, నిద్రలేని కళ్ళు, విశ్రాంతి లేని చేతులు. మెడలో చెమటకి నానీనానీ చర్మపు రంగులో కలిసిపోయి ఉందోలేదో అన్నట్లనిపించే పసుపుతాడు. ఆమె కళ్ళు గతాన్నీ, భవిష్యత్తునీ కలిపి శూన్యంలోకి చూస్తున్నాయి. నిజానికి ఆ రెంటి పట్ల ఆమెకెప్పుడూ చింతలేదు. ఆమె ఒకరోజు ముందు జరిగిన అలజడినీ, కొద్దిరోజుల నుంచీ జరుగుతున్న సంఘటనలనీ బేరీజు వేసుకుంటూ ఉంది.

నిన్న ఉదయమనగా లోయలో కలకలం రేగింది. అప్పట్నించీ చెన్నమ్మనీ, ఆచారినీ కలిపి తిడు తూనే ఉంది జయమ్మ. అప్పటివరకు వాళ్ళిద్దరు అక్క చెల్లెళ్ళలా మెసిలేవారు. తనకూ ఆచారికీ అంటగట్టి పూనకం వచ్చినదానిలా జయమ్మ తిడుతూ ఉంటే హతాశురాలై చూస్తుండిపోయింది చెన్నమ్మ. అప్పటి నుంచీ ఆమె అక్కడ పచ్చి మంచినీళ్ళు ముట్టలేదు.

జరిగిన గొడవేమిటో శీనుకు మొదట అర్థం కాలేదు. అర్థమయ్యాక నమ్మబుద్ధి కాలేదు. నిజమో కాదో తెలుసుకోవడానికి ఆచారిని కలుద్దామని కొండ గుడికి వెళ్ళాడు. అప్పటికే అతడు అక్కడ నుంచి వెళ్ళిపోయాడని తెలిసింది.



ఆచారి వెళ్ళిపోయాడని శీను చెప్పగానే జయమ్మ కోపం కట్టలు తెంచుకుంది. ఒక్క ఉదుటున లేచి గుడిసెలోకి వెళ్ళి చెన్నమ్మ బట్టలు తీసి బయటకు గిరాటేసింది. ఇక మొహం చూపించనక్కర్లేదంది. శీను అడ్డుపడబోతే,

"ఓ శీనయ్యా! నీకు తెలవదా, నేనూ ఈ యమ్మి లాగే ఇక్కడికి రాలేదా. అప్పుడు నాకు మగడుండాడా? పసిగుడ్డుతో నా బతుకు నేను బతకి చూపలేదా... నేనొంటిగా నిలబళ్ళేదా... ఈ రంకుతనం నేను చేయలేకా...'' అని చెన్నమ్మ బట్టలు బయటకు విసిరి కొట్టింది.

పంతం పడితే ఒదిలే రకంకాదు జయమ్మ. కిందటి రోజు ఉదయమనగా మొదలైన గొడవ మరుసటిరోజు సాయంత్రం దాకా సాగుతూనే ఉంది. జయమ్మ కటువైన మాటలకు చెన్నమ్మ ఒక్కమాట కూడా మాట్లాడలేదు. బయటపడిన బట్టలన్నీ మూట కట్టుకుంది. రాత్రంతా గుడిసె ముందు పంచలోనే కన్నార్పకుండా కూర్చుంది. కొడుకు తిన్నాడో లేదో కూడా చూడలేదు.

చల్లారిపోయిన టీ గ్లాసు మీద ఈగలు ముసురుతున్నాయి. శీనుకు ఆచారి కళ్ళ ముందు మెదిలి, 'పోయినోడు పోకుండా ఈ యమ్మి మీద అపవాదు నిజం చేసిపోయాడు,' అనుకున్నాడు. అప్పటికీ అతడి మనసులో అదింకా అపవాదుగానే ఉంది. నిజమో కాదో అతడింతవరకూ ఆలోచించలేదు.

అక్కడి నిశ్శబ్దాన్ని భంగం చేస్తూ జయమ్మ, "ఇదిగో శీనయ్యా ఆచారి చేసుకున్న పుణ్యాం పుట్టలో పోసుకున్నాడు. మొహం చూపడానికి సిగ్గుసెరం అడ్డొచ్చినట్టుంది- కొత్తాయన వొచ్చేదాక కొండమీద నువ్వే దీపం ముట్టించి రా,'' అన్నది.

శీను ఏమీ మాట్లాడక వెళ్ళడానికి లేచి నిల్చొని పైకి చూశాడు. అతడి చుట్టూ లోయ పైకప్పు కూలిన పురాతన కోటలా దిగులుగా ఉంది. చుట్టూ ఎత్తయిన

కొండల ఏటవాలు మీద పొడవాటి చెట్లు గంభీరంగా నుంచుని ఉన్నాయి. కొండ శిఖరాల పగుళ్ళ నుంచి బండరాళ్ళు ఎప్పుడెప్పుడు జారి లోయలో పడతాయో అన్నట్లున్నాయి.

జయమ్మ తిట్లు సాగుతూనే ఉన్నాయి. విని విని చెన్నమ్మ సద్దిన మూట చంక నెత్తుకుంది. పిల్లోడు లేచి నిలుచున్నాడు. చెన్నమ్మ బయల్దేరడం చూసి జయమ్మ, "ఓ మణెమ్మా... ఆ యమ్మికొక వంద కాగితం తీసివ్వు. దగ్గిరుంచుకోమను. యాడికి పోతారో ఏమో," అంది.

మణెమ్మ మినప్పప్పు పక్కనపెట్టి చేతులు కొంగుకు తుడుచుకుని రేకుల డబ్బాలోంచి వంద నోటు తీసి చెన్నమ్మ కివ్వబోయింది.

చెన్నమ్మ దానివంక చూడకుండా బయటికి నడుస్తూ, 'అక్కా వెళ్ళొస్తా'నని చెప్పినా, అటు తిరిగి పడుకున్న జయమ్మ సరేనని కూడా చెప్పలేదు. తల్లిని అనుసరిస్తూ బయటకు నడుస్తున్న పిల్లవాడు 'పెద్దమ్మా పోయొస్తా'ను అని అన్నా జయమ్మ కదిలినట్లు కదిలి మళ్ళీ బిగదీసుకు పడుకుంది. చెన్నమ్మ కనుకొనల నుండి సన్నగా కారుతోన్న నీటిని పిడికిలితో తుడుచు కుంటూ, "పోయొస్తా శీనయ్యా," అంటూ తలొంచు కుని బయటికి నడిచింది.

శీను ఒక్కసారి భారంగా నిట్టూర్చి జయమ్మను చూసి, 'ఈమెదెంత కటినమైన మనసు,' అనుకుని స్నానానికని జలపాతం వైపు బయల్దేరాడు. అడుగులు చిన్నగా ముందుకు పడుతుంటే జయమ్మ మాటలు మళ్ళీ వెనక నుంచి వినిపించాయి.

"ఓ శీనయ్యా... సత్రం బాపనాయనకి చెప్పు. ముసిలోళ్ళిద్దరికి పుణ్యానికొచ్చిన పచ్చి మామిడి కాయలు అరగలేదంట- రేత్రికి కూడు తినరంట. ఆళ్ళిద్దరికీ వండొద్దని చెప్పు..." ఆమె మాటలు దూర మవుతూ ఉన్నాయి. వెనక్కి తిరిగి వింటున్నట్లు చెన్నమ్మకేసి చూశాడు. చంకలో మూటతో కొడుకు చేయి పట్టుకుని చిన్నగా దారంట నడిచిపోతూ ఉంది ఆమె.

శీను జయమ్మ చేతి కింద మనిషి కాడు. అతడికి ఇవాళ ఇక్కడ ఉండాలన్న నియమం లేదు. రేపేమిటన్న చింత లేదు. ఎక్కడ తోస్తే అక్కడికి వెళ్తాడు. కొన్నాళ్లు సిద్దేశ్వరంలో ఉంటాడు. శివరాత్రికి శ్రీశైలం చేరు కుంటాడు. రోహిణికి భైరవకోన కొస్తాడు. ఎక్కడి కెళ్ళినా సాధువులతో స్నేహితం. సత్రంలో భోజనం, చెట్ల క్రింద నిద్ర- అదే జీవితం. ఎక్కడికి వెళ్ళినా అక్కడి మనుషులతో కలిసిపోతాడు. నీది నాది అన కుండా పనిచేస్తాడు. వాళ్ళు పెట్టింది తింటాడు. ఎంతోకాలం నుంచి అతడీ లోయకు వచ్చి వెళ్తుండటం చేత ఇక్కడి మనుషులందరూ అతడికి చిరపరిచితం. అందరి దగ్గర పనిచేసినట్లుగానే జయమ్మ కొట్లోనూ ఎంగిలి గ్లాసులు, ప్లేట్లు కడుగుతాడు. పొయ్యి మీద టీ పెడతాడు. వచ్చినవారికి కావలసినవి చూస్తాడు. ఇంతా చేసి అతడు అక్కడ తాగేది టీ మాత్రమే.

జయమ్మ కొట్టు నుండి అర ఫర్లాంగు దూరం నడిస్తే కొండ శిఖరం పైనున్న రాళ్ళ పగుళ్ళ నుండి నీళ్లు లోయలోకి దూకే జలపాతం. శీను అక్కడికి చేరు కునేసరికి ఒకరిద్దరు యాత్రికులు పై నుంచి పడుతున్న నీళ్ల క్రింద నుంచుని కేరింతలు కొడుతూ ఉన్నారు. ఆ లోయకు చుట్టూతా వందమైళ్ల దూరాన కరువు



ప్రాంతం కాబట్టి అక్కడికి వచ్చే యాత్రికులు తక్కువ.

కండువా నడుముకి చుట్టుకుని జలపాతం కింద నుంచుంటే శీనుకు చల్లనినీళ్లు ఒంటికి తగిలి వేళ్లు కొంకర్లుపోతూ ఉన్నాయి. అతడికి అక్కడ స్నానం చేయడమంటే చాలా ఇష్టం. రాళ్ళ పగుళ్ళ మధ్య నుంచి పారుతున్న నీరు పై నుంచి నెత్తిమీద పడి భుజాలను ఒంటిని తడుపుతూ పాదాల నుంచి కాలువలోకి పడుతూ ఉంటే మనిషి నిలువెల్లా పులకించిపోతాడు. కళ్ళకడ్డంగా గంతలు కట్టిన నీటిధారలో తన సమస్త ప్రయాణాలని, బాధలని, దుఃఖాలని మరచి గంటల తరబడి పరవశిస్తూ ఉంటాడు. కాని ఆరోజెందుకో కొంకర్లుపోయే చలిలో కూడా నిశ్చలమైన యోగిలా నీటి ధార కింద నుంచున్నాడు. పై నుంచి పడుతున్న నీరు అతడికివాళ పరవశాన్ని కలిగించడం లేదు. పై నుంచి పడుతున్న చల్లటి నీరు శరీరాన్ని చుట్టుముడుతున్నా అతడు తపస్సు చలించని ముని వలె కూర్చుని, 'ఎంత కటినమైన మనసు,' అని జయమ్మని తలుచుకొని తనలోతాను గొణుక్కున్నాడు. ఆ లోయలో అతడికి అంతకు ముందున్నంత ప్రశాంతత లేదు.

నెత్తి మీది నుంచి పాదాల దాకా ఒళ్లు తడుపుకుని గట్టు మీద వచ్చి నుంచుంటే శరీరం ఒణుకుతూ



ఉంది. పొద్దుగూకే కొద్దీ యాత్రికుల స్నానఘట్టం ఖాళీ అవుతూ ఉంది. స్నానాలు కానిచ్చిన వాళ్ళు గుడిమెట్ల వైపు పోతూ ఉన్నారు. ఒళ్ళు తుడుచుకుని వీబూతి నామాలు పెట్టుకుని కొండ గుడి వైపు నడుస్తుంటే అతడిని అల్లంతదూరం నుంచి చూసి అడివికోళ్లు గబగబ చెట్లల్లో దూరుతూ ఉన్నాయి. ఆలోచిస్తూనే శీను కొండ దిగి సత్రం చేరుకునేసరికి సత్రపాయన లోపల తీరికగా కూర్చుని, "ఏంది శీనయ్యా ఈయాలప్పుడొచ్చినావు," అన్నాడు.

"దీపం ముట్టించడానికి పోతన్నాగానే... ముసిలోళ్లిద్దరికి వంట చేయొద్దని జయమ్మ చెప్పింది- అది చెప్పిపోదామనే ఇటొచ్చా," అన్నాడు శీను.

"సరె... సరె... ఇప్పుడె ముసిల్దొచ్చి చెప్పి పోయిందిలే... ఆచారి పత్తాలేడు- నువ్వు పోయిరా," అన్నాడు సత్రపాయన.

లోయలోకి ప్రవేశించే ముందు అర కిలోమీటరు దూరంలో పెద్ద రాతికొండ వస్తుంది. దానిని కొండగుడి అంటారు. ఒకే రాతి కొండలో తొలిచిన గుడి కాబట్టి దానికా పేరొచ్చి ఉండవచ్చు. ఒకటే శిలలో లోపలికి తొలిచిన మూడు నాలుగు చీకటిగదులు. వాటిలో నేలలోకి దించిన నల్లటిలింగాలు. జలపాతం నుంచి కొండ గుడిని చేరుకోవాలంటే ముందు రాళ్ళగుట్టలతో వున్న కొండ ఎక్కవలసి వుంటుంది. ధర్మసత్రం ఆ కొండ వాలు మీదనే ఉంది. దాని పక్కనే జలపాతం నుంచి వచ్చే నీళ్లు లబలబమని బయటికి పోయే కాలువ.

కొండరాళ్ళ మధ్య నుంచి మెట్లెక్కుతూ కొండ గుడికి చేరుకున్నాడు. కొండని తొలిచిన గదుల గోడలపై కర్పూరం కలిసిన దీపపు కవురునూనె లేమి. మరువంతో కలిపి గుచ్చిన మల్లెపూలు, పచ్చి కొబ్బరి, సాంబ్రాణి వాసన. స్నానంచేసి వచ్చిన భక్తులు నంది ముందు కొబ్బరికాయలు కొట్టి మొక్కుతున్నారు. పక్కపక్కనే ఉన్న ఆ మూడు గుళ్లలోనూ భక్తులెవరైనా దీపం ఆరిపోకుండా నూనెపోసి ఒత్తి వెలిగిస్తూనే వుంటారు. కాని అక్కడికి కొద్ది దూరాన బండ కింద

సొరంగంలోకి వెళ్ళి దీపం ముట్టించి రావాలంటే ఎవరికైనా భయమే. మనిషి దూరేంత కంత- పెద్ద కొండ రాయి కింద ఉండటంతో ఎవరికీ కానరాక చాటుగా ఉంటుంది. సొరంగాని కిరువైపులా నెత్తిన పొట్టేలు కొమ్ములతో చేతిలో గదతో పరమ శివుడికి కాపలా కాస్తున్న వీరభద్రుడి చెక్కిన బొమ్మలు. ప్రతి రోజూ అక్కడ దీపారాధన చేసేది ఆచారే. గత కొద్ది సంవత్సరాలుగా అతడికి అదే పని. అతడు తప్ప ఇంకెవరూ అందులోకి పోలేరు. గతరాత్రి ఎవరికీ చెప్పాపెట్టకుండా అతనెటో వెళ్లిపోయాడు. అతడికీ చెన్నమ్మకీ రంకుతనం ఉందని పుకారు లేచింది. అది ఆచారి చెవిన పడింది. అక్కడి మనుషులు తన గురించి అలా అనుకుంటున్నారని తెలియడంతో అతడా లోయ విడిచిపెట్టాడు. వెళ్లే ముందు ఎవరికీ చెప్పలేదు. అతడు మళ్ళీ వస్తాడని ఎదురుచూసేవాళ్లు ఎవరూ లేరు.

శీను సొరంగానికి అడ్డంగా పెట్టిన చెక్కల తడికను పక్కకు నెట్టి మోకాళ్ల మీద వంగి లోపలికి చూశాడు. అంతా కటిక చీకటి. అక్కడ నుంచి కొద్దిగా ముందుకు పాక్కుంటూ కాస్త వెడల్పుగా తొలచిన మనిషి కూర్చోగలిగేంత గదిని చేరుకున్నాడు. నేలలోకి దించిన శివలింగం ముందు క్రితంరోజు సాయంత్రం ఆచారి వెలిగించిపోయిన దీపం మిణుక్కుమంటూ ఆరిపోయే దశలో ఉంది. ఆరిపోయే ఒత్తిని రాజేసి నూనె పోస్తూ ఉంటే ఆచారి కళ్లలో మెదిలాడు. అక్కడే తొలిసారి ఆచారిని చూశాడు అతడు. నల్లటి చెట్టంత మడిసి. పక్కటెమికల దాకా పెరిగిన పొడవాటి జుట్టు. గుండెలదాకా వేలాడే నల్లటి దారపు పీచుగెడ్డం. బక్క పలచటి మనిషికి ఎప్పుడూ అచ్ఛాదన లేని విశాలమైన వక్షం. ఆచారి చదువుకున్న మనిషి కాడు. విని నేర్చుకున్న పురాణకాలక్షేపమే. పంచె పైకి మడిచి దక్షుడి తల నరికిన వీరభద్రుడి దక్షయజ్ఞం కథ చెప్తుంటే ఒళ్లు గగుర్పొడిచేది. చెవులొగ్గబట్టి వినేవాడు. చుట్టు పక్కల ఊళ్లలో పేరున్న పూజారి. భవబంధాలు లేని మనిషి.

'అసుమంటోడు ఏమైపోయాడు. ఆ మనిషికి ఆడమనిషి కావాల్సొచ్చింది. చేసుకున్న పుణ్యం ఏమైపోను. భవబంధాలు లేని మనిషికి ఈతిబాధలు ఎరుకలేవా. ఎవురికీ చెప్పకుండా దేనికోసం వెతుక్కుంటూ పోయాడు. రాయిలాంటి మనిషి ఆడ మనిషికి కరిగిపోయాడు. ఒంటి కాలిమీద తపస్సు చేసే ముని కాలుజారి లోయలోకి జారిపడినట్లు ఎల్లిపోయాడు.'

మొదటిసారి అతడక్కడికొచ్చినప్పుడు ఆచారే అతనికి సొరంగం గురించి చెప్పాడు. ఆరోజు ఆచారి లోపల కూర్చుని, "దీని పొడవు పామూరుదాకా ఉంది సావి. మొత్తం ముప్ఫైమైళ్లు. అదుగో ఆయన ఉండాడు సూడు సుబ్బయ్య సావంటారు. ఆయనొక్కడే ఇందులోంచి అక్కడదాకా పోయాడు. అందుకే బయట ఆయన బొమ్మ చెక్కి పెట్టారు...'' అన్నాడు.

ఇప్పుడు సొరంగం బయట సుబ్బయ్యస్వామే మిగిలాడు. లోపల ఆచారి లేడు. అంతకుమించి ఆచారెవరో అతని గత జీవితమేంటో తెలియదు. తెలుసుకోవాల్సిన అవసరం రాలేదు.

రాతి ప్రదేశం కావడంతో ఒళ్ళంతా చెమటలు కారుతూ ఉన్నాయి. అక్కడ నుంచి రెండు మెట్ల పైన సన్నటిదీపం వెలుగులో మిణుక్కుమంటున్న ఇంకో



గది. అక్కడ నుంచే సొరంగం మొదలవుతుంది. శీను మోకాళ్ల మీద కూర్చునే చిమ్మచీకటిలో రెండో గదివైపు పాకబోయాడు. ముందుకు జరగబోతున్నప్పుడల్లా పురుగులు రివ్వుమని మొహాన కొడుతూ ఉన్నాయి. పురుగులు కావవి, అడవి సీతాకోకచిలుకలు అనుకున్నాడు. అగ్గిపుల్ల ముట్టించి లోపలికి దూరాడు. భరించలేని వాసన. లోపల కొడిగడుతున్న దీపం ముందు ఒత్తి రాజేసి సందేహిస్తూనే సొరంగం వెళ్లే దారి చూశాడు. అతడికది చీకటిమడుగులా తోచింది.

"ఎవురూ రాలేని చోటికి ఆచారి ఎలా వచ్చేవాడు. చెన్నమ్మ... ఆచారి... అది నిజమేనా... నిజమో కాదో ఎవరికి తెలుసు. అది ఎప్పటికీ తెలియని రహస్యం. ఎవురు చూశారు. నిజమే అయ్యుండాల. నిజం కాకపోతే ఆచారెందుకుపోయాడు. తప్పు చేసినోడు కనుకనే వెళ్లిపోయాడు. ఎల్లినోడు ఒంటరిగా ఎట్టెల్లాడు... యాడికి పోయుంటాడు. సిద్ధేశ్వరంలో ఉంటాడా... మహానంది పోయుండాల... మళ్లీ యాడ కలుస్తాడు... చేతి పక్కన చీకట్లో ఏదో కదిలిన చప్పుడైంది. నిర్జనంగున్న చోటులో అదేమై ఉంటుంది... చుట్టుకునున్న పావేమో..."

ఆ ఆలోచన రాగానే భయంతో మోకాళ్ల మీద కూర్చునే వెనక్కు తిరిగి పైకి చూశాడు. పురుగులు



కావవి మసకచీకట్లో కప్పుకు వేలాడుతూ వీపుకు తగులుతున్న గబ్బిళాలు. అది... గబ్బిళాల గుండం. గబగబ పాక్కుంటూ బయటకు వచ్చాడు. ఒళ్లంతా చెమటతో తడిసిపోయి ఉంది. ఒంటికీ పంచెకీ బొగ్గు రాసినట్లు నల్లటి మరకలు. ఆచారి అలవాటున్న మనిషి. శీనుకదే తొలిసారి.

గుహలోంచి బయటకు రాగానే ఒంటికి చల్లటి గాలి తగిలి ప్రాణం లేచి వచ్చింది శీనుకు. వెనక్కు తిరిగి లోపలికి చూస్తే లోపల వెలుగుతున్న రెండు దీపాలు రాక్షసుడి రెండు కళ్లలా కనిపించాయి. లోయ మధ్య చీకటలుముకోవడంతో చెట్ల మధ్య గిలకోళ్ళు గుయ్యిమని గోలచేస్తూ ఉన్నాయి. నీలాకాశం నుంచి నక్షత్రాలు చించుకొస్తున్నాయి. చీకటి పడుతున్నా చెకుముకి పిట్ట డుముక్కుడుముక్కుమంటూ ఉంది. ఎత్తుగా ఉన్న మామిడిమాను మీద రెండు కోతులు పేలు చూసుకుంటున్నాయి.

కొండగుడి ముందు భక్తులు పూజలు కానిచ్చి మెట్ల మీద కూర్చున్నారు. శీనుకు తను వెళ్ళిన పని పూర్తయింది. ఇక ఎక్కడికో వెళ్ళాలనేమి లేదు. అతడి కోసం ఎదురుచూసే వారెవరూ లేరు. ఎటైనా పోవచ్చు. ఎక్కడైనా పడుకోవచ్చు. అతడికి తనదైన గూడంటూ లేదు. కాకుంటే సత్రపాయన, 'ఇయాల శీనయ్యాడికి బోయాడు, కింద జయమ్మ కొట్లో పడుకున్నాడేమో,' అనుకుంటే- 'శీను సత్రంలో వున్నాడ'ని జయమ్మనుకుంటుంది. సత్రం మెట్లమీద యాత్రికులు వంటాయన గంట కోసం చూస్తూ కూర్చున్నారు. లోపల సత్రపాయన కళ్ళజోడు పెట్టుకుని లెక్కలు చూస్తూ ఉన్నాడు.

శీనుకి ఆకలనిపించలేదు. సత్రపాయన కంట పడకుండా కాస్త ముందుకి అడుగు లేశాడు. గూని ముసలమ్మ మండపంలో పక్కలేసుకుని కూర్చునుంటే ముసలాయన నడుం వాల్చి ఉన్నాడు. ఎక్కడో పుణ్యక్షేత్రంలో గుళ్ళు చేయించుకుని నుదుట ఇంతేసి కుంకుమబొట్టు పెట్టుకున్నారు. అతడు ముసిల్దాన్నే

మాట్టాడించగలడు. ముసలాయనకి పుట్టచెవుడు. శీను ఆమె దగ్గిరకెళ్ళి నుంచునే, "ఏందమ్మమ్మా అన్నమరగ లేదా," అనడిగాడు.

ముసలామె మసకచీకట్లో కళ్ళకి చేతులడ్డం పెట్టుకుని, "ఏంది శీనయ్యా నువ్వా... రెండు కాయలు కొట్టిమ్మనడిగితే చెన్నమ్మ కొడుకు తెంపిచ్చినాడు. నోరంతా పులుపు..." ముసిల్ది చెప్పుకుపోతూ ఉంది.

వాళ్ళిక్కడకొచ్చి మూడు దినాలయింది. రేపో మాపో రాలిపోయే ఆకులు. వచ్చినరోజు, "ఏంద మ్మమ్మా ఇంత ఎండలో రాకుంటే ఏంబోయింది," అనడిగాడు శీను.

"ఏం చెప్పమంటావు మనవడా, మా ముసలా యనకి దేశాలు చుట్టి రావాలని బుద్ధి పుట్టింది. అలివి గాని పలవ, యాడా నిలవజాలని గుణం. కొడుకులు కూతుళ్ళే కాదు, ఎవరి మాటా ఇనడు. మొండినాబట్ట-నా పాణానికొస్తంది. యాభై ఏళ్ళుగా బరిస్తా ఉండాను. ఏం చెప్పమంటావు నాయనా నా బాధ," అన్నది. తన గురించే కాబోలని ముసిలాయన బోసినోటితో ముసి ముసి నవ్వులు నవ్వుతూ ఉన్నాడు. వాళ్ళిద్దరు మూడు దినాల నుంచి సత్రంలోనే పడుకుంటున్నారు.

ముసలామె గొణుగుతూనే నేల మీద మేను వాల్చింది. శీను ఆమె గురించి ఆలోచిస్తూ ముందుకు నడిచాడు.

'యాభై ఏళ్ళ కాపరం. మగడ్ని ఇంకా బరిస్తా ఉంది. నేను రాను నీ దారి నూ పో అనొచ్చుగా. ఎందు కనదు. విడవలేని గుణం. ఎలా విడిచి ఉండగలదు... అనుబంధం అనుమంటిది... ఇప్పటిదాకా వచ్చిన తోడు ఈ క్షణానికే పోతుందా...' చూడగా చూడగా శీనుకి ఆమె యాభైయేళ్ళ జీవితం పెద్ద లోయలా అని పించింది. ఆ లోయలో అతనికింకేమేమో కనిపిం చాయి. యుక్తవయసులో ఉన్న యువతీ యువకులు... పెళ్ళి... పిల్లలు... సంసారం... పిల్లల పెళ్ళిళ్ళు... మనవలు... మనవరాళ్ళు... ప్రయాణాలు... ఆలోచించే కొద్దీ ఆ ముసలామె ఎవరూ చేరుకోనంత ఎత్తున ఉన్నట్లనిపించింది.

'ఆలుమగలంటే అలాగుండాలి. చెన్నమ్మా-నీకూ పెనిమిటి లేడా... నీవూ ముసల్దానిలా ఎందుకు లేవు... నీవు చేసిన తప్పేమిటి?' అనుకొన్నాడు శీను.

అతడు కొండ ఎక్కుతూ ఉంటే కాళ్ళకు చిన్న చిన్న రాళ్ళు తగిలి కిందకు దొర్లిపోతూ ఉన్నాయి. పైకి వెళ్ళేకొద్దీ మనుషులు కంటికి చిన్నగా కనిపిస్తున్నారు. అక్కడక్కడా వెలుగుతున్న దీపాలు. మామిడిమాను కింద జయమ్మ కొట్టు కట్టేసి ఉంది. గుడిసె లోపల మిణుక్కుమంటున్న దీపం. అతడికి జయమ్మ గతం కళ్ళ ముందు కదిలింది.

జయమ్మని పదేళ్ళ నుంచీ చూస్తున్నాడు. పది హేనేళ్ళ క్రితం భర్తని పోగొట్టుకుని మూడు నెలల పిల్ల వాడితో అక్కడ అడుగుపెట్టింది. అప్పటి నుండి అక్కడే జీవనం. ఆ చెట్టు కిందనే చిన్న కొట్టు పెట్టు కుంది. మాట కఠినమైనా మనసు మంచిది. అక్కడికి వచ్చే భక్తులకు, యాత్రికులకు రెండు రూపాయల టీ అమ్మినా దిక్కూ మొక్కూలేని బైరాగులకి, సాధువులకి అర్ధ రూపాయికే టీ పోస్తుంది. డబ్బుకి ఆశపడే గుణం కాదు. ఆ యమ్మి దానంచెయ్యని పూటలేదు. నియతి తో జీవితం నడుపు కొచ్చింది. పుణ్యాత్మురాలు. ఆ యమ్మిలా బతకాలంటే ఎంత కష్టం ఓర్చుకోవాల.



మంచిగ బతకాలంటే మహాకష్టం. చెడ్డగ బతికేందుకు సవాలక్ష దారులు...

ఆలోచిస్తూనే ఎంతసేపు నడిచాడో తెలియదు. కొండ శిఖరం పై పెద్ద రాయిమీద నుంచుంటే ఎదురుగా లోయ కనిపించనంత లోతుగా ఉంది. 'ఈ లోయ కంటే జయమ్మ బతుకు లోతుగా వుంది- ఆమె జీవితమంతా ఓర్చుకున్న చీకటే,' శీను తనలో తను గొణుక్కుంటుంటే కాలికి చిన్నరాయి తగిలి ధనధన లోయలోకి పడింది. ముందుకు వంగినట్లు వంగి తమాయించుకుని వెనక్కు జరిగి నిలబడ్డాడు. ఎదురుగా అడుగు కనిపించని లోతైన అగాథం.

'ఎక్కడ జయమ్మ, ఎక్కడ చెన్నమ్మ. వాళ్ళిద్దరి మద్దెన ఎంత తేడా. ఆ యమ్మి పర్వత శిఖరం మీదుంటే ఈ యమ్మి పాతాళంలో ఉంది... చెన్నమ్మ కూడా జయమ్మలా ఉండకూడదా... ఎక్కడుంది లోపం... ఆమె చేసిన తప్పేమిటి?' చెన్నమ్మ జయమ్మలా లేనందుకు అతడికి బాధ కలిగింది. అతడి అశాంతికి కారణం కూడా అదే. లోయ మీద గూళ్లకు చేరే పక్షుల గుంపును చూసి అతడికి మరింత దిగులు కలిగింది. అతడి మనసంతా గూడులేని పక్షిలా అశాంతిగా గతం నుంచి వర్తమానానికి, వర్తమానం నుంచి గతానికి తిరగసాగింది.



"ఆ మాటకొస్తే జయమ్మ మాదిరే పది నెలల క్రితం పదేళ్ల పిల్లవాడితో వచ్చింది చెన్నమ్మ. పక్కన మొగుడు లేడు. మొహాన బొట్టు మాత్రం ఉంది. మొదట రెండు రోజులు సత్రంలో పడుకుంది. ఆ రెండురోజులూ ఒళ్లెరగకుండా పనిచేసింది. ఆ తరువాత ఆమెకు జయమ్మ పరిచయం అయింది. వచ్చిన రోజే, 'నీ మగడేడే పిల్లా,' అని జయమ్మ అడిగితే, 'ఏం చెప్పమంటావక్కా... ఒక పనికి పోడు, ఓచోట కూర్చోడు. తాను చెయ్యడు, నన్ను చేయనీయడు. అట్టాంటోడితో బతికేదేంటిదని కొడుకునేసుకుని దేశాలు పట్టి పోతన్నా... నీకూ భారం కానులే,' అన్నది చెన్నమ్మ.

"భారమేంది చెల్లా ఈ అడివిలో మూగజీవాలెన్నో ఉండాయి. వాటితో పాటే మేమూ... అలానే నువ్వూనూ," అన్నది జయమ్మ. ఎంత మంచి మనసు. ఎవురుంటారియాల. మనసెంత మెత్తనో మాటంత కటీనం. ఎవరేమన్నా తూలిపోయే గుణం కాదు గుండె నిబ్బరం గల మనిషి. కోపమొస్తే ఆమె నోటికి లోయలో రాళ్ళు కూడా దడుస్తాయి.

చెన్నమ్మకి వచ్చినన్ని రోజులు పనీపాటాతోనే గడిచిపోయింది. హోటలు కాడ పిండి రుబ్బే పని దగ్గర నుంచి సత్రంలో బియ్యం ఏరే పని వరకూ తనే చేసేది చెన్నమ్మ. ఆ యమ్మి గారెలు చేస్తే ఎంత కమ్మగా ఉంటాయి. నాది నీది అనకుండా అక్కడా ఆ పనీ ఈ పనీ చేసింది. ఎప్పుడూ వంచిన నడుం ఎత్తుదు. చేతిలో పనేగాని నోటమాట లేదు. జయమ్మ నడిగితే ముంగిముండలు అలానే వుంటాయంటుందిగామాలు. మరెందుకో ఆ యమ్మి ఎక్కడెంత గొడ్డుచాకిరీ చేసినా ఎవరి దగ్గిర చేయి చాపలేదు. ప్రాణానికి బుక్కెడు బువ్వ తప్పితే మరేదీ ఆశించ లేదు.

అక్కడేకాక లోయలోకి వచ్చే కాలిబాట పక్కన కొండగుడిని ప్రతిరోజూ శుభ్రం చేసే పని కూడా చెన్నమ్మే చేసేది. ఆచారి ఆమెకి అక్కడే పరిచయమయ్యాడు. గుడిని చిమ్మేటప్పుడు కడిగేటప్పుడు

ఆచారి దగ్గిరుండి పని చేయించుకునేవాడు. పనులు పూర్తయ్యాక భోజనాలు చేసి అందరూ పడుకున్నాక రాత్రి నడిజాము దాకా వాళ్ల పురాణ కాలక్షేపం సాగేది. చెట్టుకింద దీపస్థంభం కింద కూర్చుని శ్రీ కాళహస్తీశ్వర శతకం, మార్కండేయ పురాణం, దక్షయజ్ఞం చెప్పే వాడు. అప్పుడప్పుడూ తను కూడా వెళ్ళి వినేవాడు.

ఆచారి అడివికెళ్లి కట్టెలు కొట్టి తెచ్చేవాడు. చెన్నమ్మ సత్రం, గుడి ముందు ఊడ్చి ముగ్గేసేది. ఆచారి సత్రానికి కావాల్సిన బియ్యం పప్పు కొనడానికి కొత్తపల్లి వెళ్తే ఆ యమ్మి డబ్బిచ్చి తనకు కావలసిన సామానులు అతడి చేత తెప్పించుకునేది. తెలీ నోళ్లు చూస్తే ఆలుమగలనుకోవాల్సిందే. వాళ్ళ సావాసం చూసి మనిషికి మనిషే తోడనుకున్నాడు తను. కడకు తెలవకుండానే చేసిన స్నేహం లోకుల చూపుకి పాపంగా కనిపించింది. కొందరు ఆళ్లిద్దరినీ జలపాతం కాడ చూశామంటే కొందరు అడవిలో కబుర్లాడుకుంటుంటే చూశామన్నారు. ఆళ్లు చూసేది ప్రతిదినం జరిగేదే. అందరి ముందు మాట్లాడుకుంటే తప్పు కానిది అడివిలో కెళ్ళి మాట్లాడుకుంటే తప్పైంది. ఆళ్లు చూసింది తాను చూడలేదా!

ఒకరోజు శీను చెట్టు కింద పడుకునుంటే వేకువ ఝామున కొండపై నుంచి రాళ్లు దొర్లి పడుతున్న చప్పుడైంది. కణుజుల గుంపనుకుని ఉరుక్కుంటూ పైకెక్కితే కిందికి దిగొస్తున్నాడు ఆచారి.

పై నుండి చూస్తే కింద చెన్నమ్మ జలపాతం కింద స్నానం చేస్తా ఉంది. కింది నుంచి చూస్తే పై మనిషి కనపడ్డు. తనకప్పుడు అనుమానం రాలేదు. ఆళ్ళిద్దరంటే చెడాలోచన లేదు. ఆళ్ళ రంకుతనం నిజమేనా? నిజమో కాదో ఎవురికి తెలుసు. నిజమే అయ్యుండాల. కళ్లతో చూడనిది నిజమెట్టా అవుద్ది. కాకుంటే మరి ఆచారెందుకు పోయాడు. ఒకేళ నిజమే అవుతే... కోనలో పూజలు చేసుకుని బతికే పూజారికి ప్రేమ పుట్టిందనుకోవాల. పుడితే తప్పేంటి. ఆ యమ్మికి ఎవురూ లేరు. ఆచారి ఎవురికీ కాడు.

అందరిలాగా బతకమంటుంది లోకం. మొగు డుంటే గూని ముసల్దానిలా బరిస్తా బతకాలి. లేదా జయమ్మలా ఒంటరిగా బతుకీడవాలి. అది తప్ప దారి లేదా... ఒకపక్క గూని ముసలమ్మ... మరొకపక్క జయమ్మ... ఒకరిది సుదీర్ఘమైన సంసారం... మరొ కరిది ఒంటిమానులాంటి ఒంటరితనం... మరి చెన్నమ్మ? అదే నిజమయితే ఆమెని విడిచి ఎందుకు పోయాడు... తప్పు కాదా...?

అతడు కొండరాయి పైకెక్కి కిందకు చూశాడు. లోయలో గుబురుచెట్లమధ్య సన్నని దారమ్మట చంకన మూటతో చెన్నమ్మ నిదానంగా నడుస్తూ ఉంది. చేతిలో పుల్లతో పక్కనే నడుస్తున్న పిల్లోడు.

'అంతా కలిసి ఆ యమ్మిని ఒంటరిని చేసి బయటికి నెట్టేశారు... అక్కడ నుండి కొత్తపల్లికి ఆరు మైళ్ళు నడవాలి. చీకట్లో ఒక్కతే వెళ్ళగలదా.'

"చెన్నమ్మా..." అని చేయెత్తి పిలిచాడు శీను- ఆమెకి వినపడే అవకాశం లేదు.

అతడిని ఎవరో చేతులు పట్టుకుని వెనక్కి లాగు తున్నట్లు తోచింది. విదిలించుకుని మరింత దూరంగా కిందికి పరిగెట్టాడు. మనసుకు దగ్గిరగా ఉన్న మనుషులు దూరం జరుగుతున్నట్లు దూరంగా ఉన్న



మనుషులు దగ్గరకొస్తున్నట్లు... కళ్లు తిరిగి అంతా మాయలా అతడికనిపించింది.

జలపాతం కింద నుంచున్నట్లు కళ్ల చుట్టూ నీటిధారలు... లోయలోకి జారిపోతున్నాడు తను... ఒక్కసారిగా చీకట్లోకి దూకినట్లు... ముందు కురికాడు శీను... చీకటి నుంచి శూన్యంలోకి జారిపోతున్నట్లు... కళ్లలో మెదులుతున్న ఆచారి.

నీళ్ల మధ్య తడిసి... పొడవాటి వెంట్రుకలను తలపై ముడేసుకుని... అదే రూపం... తడిసిన సన్నటి గెడ్డం... అనాచ్ఛాదితమైన దేహం... అతడూ ఈ అగాథంలోకి వెళ్లిపోయాడా... భవబంధాలకు కరిగి పోయాడా... కాదు... అస్పష్టమైన రూపం... అన్నిటికన్నా మించి మనిషికి మనిషే తోడని నమ్మిన మనిషి... అంతకు మించి మరింకేమీ లేదు... క్రమంగా అర్థమవు తున్న రూపం...

"చెన్నమ్మా..." అని మరొకసారి గట్టిగా పిలిచాడు శీను. అవతలి నుంచి సమాధానం లేదు.

కొండ మధ్య తొలిచిన ఎత్తయిన కాలిబాటని తప్పుకుని మసక వెలుతురులో గుబురుచెట్లని తోసు కుంటూ, పరిగెడుతూ ఆమెని ఆగమని కేక వేశాడు. రాళ్ల మీద దబదబ దిగుతున్న చప్పుడికి చెట్లమీద పికిలిపిట్టలు గాలిలోకి లేచి గిరికీలు కొడుతున్నాయి. ఆయువుపట్టులో విల్లుదెబ్బ తిన్న వన్యప్రాణి కొండ మీద నుంచి దొర్లిపడుతూ ఉన్నట్టు అతడు కొండరాళ్ల నుండి పొర్లుకుంటూ పరిగెడతా వస్తుంటే చెట్ల ముళ్లు ఒంటికి గీరుకుపోతూ ఉన్నాయి. రాళ్లు దొర్లి పడుతున్న శబ్దానికి చెట్ల మీద కోతులు పక్కన చెట్ల మీదికి ఉరికాయి.

చెట్ల మధ్య నుంచి చిన్నగా నడిచిపోతున్న చెన్నమ్మకు కొండపై నుంచి ఎవరో తనను పిలుస్తు న్నట్లు కేక వినపడి దడదడలాడే గుండెలతో అక్కడే నుంచుండిపోయింది. ఆమె కంటికి పిలుపు తప్ప మనిషి కనపడలేదు. ఒక్కక్షణం తరవాత కొండపై నుంచి చెట్టుకొమ్మ విరిగి లోయలో పడ్డట్టు శీను ఆమె ముందు విరుచుకుపడ్డాడు.

ఆమె ముందు పడీపడగానే శీను పైకి లేచి, "యాడికి పోతుండావు చెన్నమ్మా," అన్నాడు ఆయాసం తీర్చుకుంటూ. అతడి ఒళ్ళంతా దుమ్ము కొట్టుకు పోయింది. శరీరమంతా చెట్ల కొమ్మలు గీరుకున్న నెత్తుటి చారలు.

చెన్నమ్మ అతడి వంక ఆశ్చర్యంగా చూసి, "యాడికేంది శీనయ్యా నువ్వు బతకటంలా... నేనూ అలానే," అని నవ్వింది. ఆ నవ్వులో బాధ లేదు.

శీను ఆమె చేతిలో సంచి తీసుకుని, "నేనూ వస్తుండా చెన్నమ్మా... నీకేదన్నా ఆసరా దొరికాక నా దారి నే పోతా," అన్నాడు.

చెన్నమ్మ ఆశ్చర్యంగా శీనుకేసి చూసి మళ్ళీ నడక మొదలెట్టింది.

ముగ్గురూ లోయలో నుంచి బయటకు నడవ సాగారు.






# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

AILA
Member

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

WWW.JANETHALAW.COM

# TANA MATRIMONIALS - FEBRUARY 2014



[TMS F260] Telugu Brahmin parents invite alliance for their attractive daughter 30 yrs, 5'3", vegetarian, born & raised in USA. Graduated from Ivy League MBA (Finance & Economics) and is working as an Associate Portfolio Manager. Trained in classical dances/music & piano (Western). Speaks fluent Telugu, understand Tamil and Hindi. Seeking any South Indian Brahmin groom (prefer veg) American post-graduate professionals with good family values, manners. Contact Mrs. Usha (Parent) 516-448-2869 gub2013@yahoo.com [0W100114]

[TMS F261] Brahmin parents invite alliance for daughter, 49, 5'4", Telugu speaking, never married, living in Houston with parents, B.Com, Veena, Very much into music. Worked as Application developer in India and is on F1 visa. Studying Computer Science. Caste no bar mbhavaraju@yahoo.com [0W101514]

[TMS F262] Seeking alliance for a Kamma girl, born & brought up in USA, 39 yrs, 5'4", Masters in Public Health, working as a high ranked executive and never married. Preferably from Telugu families. Caste no bar. Please contact: nm1752 @gmail.com [0W101513]

[TMS F263] Respectful Telugu Kamma family inviting alliance for their slim, good looking, modest, humble, 5'1", and 31 yr old daughter studied MS engineering in USA and working as a software engineer in Midwest region. Married briefly, but divorced as ex-husband was untenable for Married life. Please contact: vrnr@yahoo.com or 586-344-3452 [0W101513]

[TMS F264] Telugu Kamma family invite alliance for their fair, tall, very beautiful daughter, 23 yrs, 5'5", US raised and is in second year Medical school. Looking for US born/raised Doctor, handsome, age between 25-30 years. Please contact with details: srama1221@gmail.com[1W120114]

[TMS F265] Andhra Kamma parents settled in Hyderabad and uncle and aunt settled in US invite alliance for 25 year old girl with fair complexion, 5'6", Indian Medical graduate (completed USMLE step 1) from good looking, fair complexion, 5'10" or taller Kamma boys who are India born and raised doctors or Medical residents. Please contact at reghsinfo@gmail.com [1W120114]

[TMS F266] Parents are looking for a suitable groom for their 27 years, 5'5" fair, slim daughter, who graduated with MBA from an Ivy League University last summer. Currently is working in a tech firm in Southern California. Ideal partner for her is an open minded, goal oriented, ambitious, professionally qualified person who grew up in USA or Canada only. Please contact Padma@imexsystems.com [1W120114]

[TMS F267] US settled South Indian Brahmins invite alliance for 36 years/5'3" daughter working as Instructional Designer in Georgia. Please contact 229-894-7334 [1W010115]

[TMS F268] Brother seeking alliance for his 47 year old sister. Kamma, divorcee without encumbrances, 5'8", Master's degree in IT, US citizen, born and raised in India. Please respond hope4freshlife@outlook.com [1W010115]

[TMS F269] Parents looking for suitable US born and raised Hindu groom, 30-32 yrs, based in SF Bay area, for their US born and raised daughter, 29 yrs, 5'3", lawyer, well read and sophisticated. Never married. For serious inquiries, please contact tanamatri@gmail.com [1W010115]

[TMS F270] Kamma parents settled in Hyderabad invite alliance for their daughter, 5'4" tall, 25yrs, M.S from Stanford. She is beautiful, lively, responsible and caring person aspiring to meet a good natured individual with strong ethical, moral and family values. Looking for handsome, good looking, fair complexion, Kamma boy who has done M.S/MBA from Ivy League Universities/Stanford/MIT/UC Berkeley. Please contact with details nmkprasad9@gmail.com [1W010115]

[TMS F271] Kamma parents invite alliance for their daughter, 5'6", 31 yrs, doctor (OBGYN), divorcee without encumbrances. She is beautiful, responsible, caring, currently working in Tennessee. Looking for US born and raised successful professional doctor/engineer between 31-34, 5'10" and above and fair. Please send photo and biodata to shweta23r @gmail.com [2W011515]

[TMS F272] Telugu Telaga Kapu brother is seeking a suitable US groom (37-40yrs) from similar castes for his sister, 37, MS (USA), H1B-EAD, settled in Washington DC. May get GC very soon. Please contact: v_saro@yahoo.com[2W011515]

[TMS F273] Telugu, Kamma family well settled in USA, looking for a suitable match for their daughter 28, born and raised in US, medium color, 5'4", sophisticated, ambitious and kind hearted, settled in west coast, graduated from top business school. Please contact: appapra1953@gmail.com[2W071514]



[TMS M606] Well-settled Kamma Physician parents invite alliance for their 28 yrs old son, 5'11", fair, doing 2nd year Internal Medicine Residency. Born and raised in USA. Seeking USA raised Physician, fair 23 to 27 yrs. Caste no bar. Contact with info at nannapanenim@yahoo.com [1W0120114]

[TMS M609] Telugu Arya Vysya US based parents inviting alliance for their handsome son, 26 years, raised and educated in the West, US & UK Citizenship with OCI card for India, 5'6",150lbs, MS in Bio-Technology and a healthcare IT professional at a major teaching Medical Institution in Chicago. Please contact raoboggavarapu2002@yahoo.com [1W120114]

[TMS M610] Kamma parents invite alliance for their son, 29, 5'9", US educated MD, final year resident, from US educated MD Physician, 24-28. Contact us with details gmtr12@yahoo.com [1W121514]

[TMS M611] Telugu Kamma parents invite alliance for their physician son, 28 yrs, 6'1" tall, very fair and handsome, born and brought up in US. He is doing 3rd year residence in Internal Medicine and starting Cardiology Fellowship in July 2015 in Northeast. Seeking alliance from well educated professionals raised in US, between 24 to 28 years. Please send bio-data and photos to pmpmvn2014@gmail.com [2W121514]





# To Advertise in the MATRIMONIALS SECTION on the TANA Website

**Rates:**

$100 for placement of a 500 character (including spaces) advertisement for 6 months on the web site; $50 renewal for the same period. There would be an additional charge of $1 for each additional word. We reserve the right to refuse the ad or make changes to suit the web site style. Please provide your name, mailing address and/or phone # for our communication. This information will be kept confidential. TANA will assign a TMS # to each advertisement. Confidentiality guaranteed.

**To place the Advertisement:**

Mail your advertisement along with a check (payable to **TANA**) to the following address:
**TANA Patrika Matrimonials; P.O.Box # 627, Hines, IL 60141**
Or (faster method)
Pay online through the link : www.tana.org/donate . Choose Patrika Matrimonial from the drop down menu. Please give the matrimonial ad you want us to post in Comments section or email to: Pellipandiri@tana.org

If you have any questions, please contact the Chairman of the TANA Matrimonials Committee:
**Jagadish Kanuru, Phone# 630-212-7792; Email: pellipandiri@tana.org**
*Please note that TANA Patrika will not be sent to all advertisers automatically. It will be mailed to our members only. Please become a life member at www.tana.org/signup to receive TANA Patrika regularly.*

## TANA PATRIKA ADVERTISEMENT TARIFFS

| | Single Insert | 6 Months | 1 Year | 2 Years |
|---|---|---|---|---|
| Back Cover | N/A | N/A | N/A | N/A |
| Inside Front cover | N/A | N/A | N/A | N/A |
| Inside Back cover | 750 | 2000 | 2500 | 3500 |
| Single Page - Color | 500 | 1500 | 1800 | 2500 |
| 1/2 Page color | 300 | 900 | 1300 | 1600 |

***Reach more than 12,000 Telugu families!***
***Advertise in TANA Patrika!***

MOVERS.Com
For All Your Moving Needs